## నోరులేని జీవిపై పైశాచికం

సమాజంలో మానవత్వం మంటగలిసిపోతోంది. కామాంధుల వికృత చేష్టలకు అభం శుభం తెలియని చిన్నారులే కాదు, నోరులేని మూగజీవాలు కూడా బలవుతున్నాయి. ఇటీవల వనపర్తి జిల్లాలో ఓ వ్యక్తి గేదెలపై అత్యాచారం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన ఘటన మరువక ముందే, మెదక్ జిల్లాలో అలాంటిదే మరో అమానవీయ ఘటన వెలుగులోకి వచ్చింది.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | బుధవారం | 24-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:193 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### తిరుమల లడ్డూ కేసులో
# కీలక మలుపు

- సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసు
- హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంలో సవాల్ చేసిన సీబీఐ
- దర్యాప్తు అధికారి నియామకం చెల్లదన్న హైకోర్టు
- సీబీఐ తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23,(నిజం చెప్తుతాం)**
తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ఆరోపణలకు సంబంధించిన కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ దర్యాప్తు అధికారి నియామకంపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై ఈ నెల 26న విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది.వివరాల్లోకి వెళితే... తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరుపుతోంది. ఈ బృందంలోని దర్యాప్తు అధికారి వెంకట్రావు, విచారణలో భాగంగా చిన్నప్పన్న అనే వ్యక్తికి నోటీసులు జారీ చేశారు.

### మేడారానికి జాతీయ
# హోదా కల్పించాలి

- సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకున్న సీఎం, మంత్రులు
- వంద రోజుల్లోనే మేడారం అభివృద్ధి
- రామప్ప ఆలయం స్ఫూర్తిగా మేడారంలో రాతి కట్టడాలు
- గతంలో అభివృద్ధి గురించి నేతలు అడగటమే గగనం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ములుగు సెప్టెంబర్23, (నిజం చెప్తుతాం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా మేడారంలోపర్యటిస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ గద్దెలను సీఎం, మంత్రులు దర్శించుకున్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగన మైన పరిస్థితి, అభివృద్ధి నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారిని ఆరోపించారు. అభివృద్ధి అంటే.. అద్దాల మేడలు, గోడలు మాత్రమే కాదన్నారు. గిరిజనుల జీవన స్థితి మెరుగుపరచడమే అసలైన అభివృద్ధి అన్నారు. గిరిజనులకు 4.20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని చెప్పారు. గిరిజనులకు దశాబ్దాల పాటు అన్యాయం జరిగిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని భావించామని తెలిపారు. ప్రభుత్వ పాలనలో గిరిజనులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు.సమ్మక్క-సారలమ్మ గద్దెల పునః నిర్మాణం అవకాశం దక్కడం నా అదృష్టమని సీఎం పేర్కొన్నారు. నిధుల కోసం గతంలో సీతక్క ఇచ్చిన వినతిపత్రాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు సీతక్క నిధులు ఇవ్వటం కాదు.. నిధుల దస్త్రాలపై ఆమె సంతకం పెడుతోందన్నారు. రాతి కట్టడాలు వందల ఏళ్లు నిలబడి ఉంటాయన్న రేవంత్ రెడ్డి రామప్ప ఆలయం స్ఫూర్తిగా మేడారంలో కూడా రాతి కట్టడాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాతి కట్టటమైతేనే సమ్మక్క-సారలమ్మల కీర్తి మరో వెయ్యేళ్లు కూడా కనిపిస్తోందన్నారు. మాల వేసుకున్నంత అకుంఠిత దీక్ష వందరోజుల్లోనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# హెచ్-1బీ ఫీజుల పెంపు

- హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంపు
- భారత ఐటీ కంపెనీలపై తక్షణ ప్రభావం స్వల్పమేనన్న ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ నివేదిక
- స్థానికంగా నియామకాలు, ఆఫ్‌షోరింగ్‌పై ఆధారపడటమే కారణమని వెల్లడి

**సెప్టెంబర్23,(నిజం చెప్తుతాం)**
అమెరికా హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచినా, భారత ఐటీ సేవల సంస్థలపై తక్షణ ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఓ ప్రముఖ నివేదిక స్పష్టం చేసింది. గత దశాబ్ద కాలంగా భారత ఐటీ కంపెనీలు హెచ్-1బీ వీసాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ నివేదిక మంగళవారం వెల్లడించింది.



### పాలస్తీనాకు మద్దతుగా
# ఇటలీలో హింస

- పలు నగరాల్లో పోలీసులతో నిరసనకారుల ఘర్షణ
- మిలన్‌లో 60 మందికి పైగా పోలీసులకు గాయాలు
- పాలస్తీనాను గుర్తించని ప్రభుత్వంపై కార్మిక సంఘాల ఆగ్రహం

**సెప్టెంబర్23,(నిజం చెప్తుతాం)**
గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యకు వ్యతిరేకంగా ఇటలీ అట్టుడికిపోయింది. పాలస్తీనాకు మద్దతుగా దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. నిన్న వేలాది మంది ప్రదర్శనకారులు రోడ్లపైకి వచ్చి పోలీసులతో ఘర్షణకు దిగారు. పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడానికి ప్రధాని జార్జియా మెలోనీ ప్రభుత్వం నిరాకరించడాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు ఈ ఆందోళనలకు పిలుపునిచ్చాయి.

### కృష్ణా జలాల్లో న్యాయమైన
# వాటా సాధిస్తాం

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 3 రోజుల పాటు కృష్ణా ట్రైబ్యునల్ లో వాదనలు కొనసాగనున్నాయి
- ట్రైబ్యునల్ ముందు రాష్ట్ర వాదనలు స్వయంగా పరిశీలిస్తా

**హైదరాబాద్,సెప్టెంబర్23,(నిజం చెప్తుతాం)**
కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి 3 రోజుల పాటు కృష్ణా ట్రైబ్యునల్ లో వాదనలు కొనసాగనున్నాయి. ట్రైబ్యునల్ లో వాదనల దృష్ట్యా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి పయనం అయ్యారు. ట్రైబ్యునల్ లో వాదనలను మంత్రి ఉత్తమ్ పరిశీలించనున్నారుట్రైబ్యునల్ ముందు రాష్ట్ర వాదనలు స్వయంగా పరిశీలిస్తానని ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. బ్రిజేష్ ట్రైబ్యునల్ -2 ఉమ్మడి ఏపీకి 1050 టీఎంసీలు కేటాయించిందని ఉత్తమ్ వెల్లడించారు



### తిరుమల బ్రహ్మోత్సవాలకు
# సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- సామాన్య భక్తుల కోసం అన్ని ప్రివిలేజ్ దర్శనాల రద్దు

**తిరుమల,సెప్టెంబర్23,(నిజం చెప్తుతాం)**
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల 24 నుంచి అక్టోబరు 2 వరకు జరగనున్న ఈ వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి సామాన్య భక్తులకే అత్యంత ప్రాధాన్యం ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది.



### బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం
# కుట్ర చేస్తోంది

- స్థానిక ఎన్నికల ముందే కులగణన వివరాలు ప్రకటించాలన్న కవిత

- గ్రామ పంచాయతీల వారీగా వివరాలు వెల్లడించాల్సిందేనని డిమాండ్
- రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న కవిత



**హైదరాబాద్,సెప్టెంబర్23, (నిజం చెప్తుతాం)**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికి ముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు.కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను తమకు అనుకూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు.



### హ్యుండాయ్‌కు
# కాసుల వర్షం

- నవరాత్రుల తొలిరోజే 11,000 కార్లు అమ్మిన హ్యుండాయ్
- గత ఐదేళ్లలో ఇదే అత్యధిక సింగిల్ డే అమ్మకం
- పండగ సీజన్ ప్రారంభంతో పెరిగిన కొనుగోళ్లు

**హైదరాబాద్,సెప్టెంబర్23, (నిజం చెప్తుతాం)**
పండగ సీజన్ ఆటోమొబైల్ రంగానికి భారీ ఊపునిచ్చింది. ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా, నవరాత్రుల మొదటి రోజైన సోమవారం ఏకంగా 11,000 కార్లను విక్రయించి రికార్డు సృష్టించింది. గత ఐదేళ్లలో ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో కార్లు అమ్ముడుపోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



### కోల్‌కతాలో దుర్గా పూజకు ముందు
# జలవిలయం

- రాత్రంతా కురిసిన వానతో జనజీవనం అస్తవ్యస్తం
- హౌరా, సీల్దా స్టేషన్లలో నీరు చేరడంతో రైళ్ల సేవలకు అంతరాయం
- పలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేళల్లో మార్పులు

**సెప్టెంబర్23,(నిజం చెప్తుతాం)**
దుర్గా పూజ ఉత్సవాలకు సిద్ధమవుతున్న కోల్‌కతా నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కురిసిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది. మంగళవారం ఉదయానికి నగరం జలదిగ్బంధంలో చిక్కుకుంది. అనేక ప్రాంతాల్లోని రోడ్లు మోకాళ్ల లోతు నీటిలో మునిగిపోవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు, నివాస సముదాయాల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



### డాలర్ దెబ్బకు రూపాయి
# విలవిల

- నేడు 18 పైసలు నష్టపోయి 88.50 వద్ద ముగింపు
- విదేశీ ఇన్వెస్టర్లు భారీగా డాలర్లు కొనుగోలు చేయడమే ప్రధాన కారణం

**సెప్టెంబర్23,(నిజం చెప్తుతాం)**
అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్టానికి పడిపోయింది. మంగళవారం ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది. సోమవారం నాటి ముగింపు 88.32తో పోలిస్తే ఈ పతనం నమోదైంది. ఇది రూపాయికి ఆల్ టైమ్ రికార్డు కనిష్ఠ స్థాయి.

# వాగు దాటాలంటే వణుకే..!

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్23:(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పరిధిలోని జూలాల్ పూర్– మెహన్ నగర్ గ్రామాల మధ్యగల బ్రిడ్జి మీద నీరు ప్రవహించడంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడ్డది. మెహన్ నగర్ నుంచి భూదాన్ పోచంపల్లి మండలనికి వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి. రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితిలో చాలా ఇబ్బంది పడ్తున్నారని మండిపడ్డారు. ఈ



బ్రిడ్జిపై మూసి నీరు పారుతుండడంతో హైదర్ పూర్– భీమనపల్లి మీదుగా సుమారు 8 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇరు గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తమ ఇబ్బందులు తొలగించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# తాగునీటి కష్టాలు ఎన్నాళ్లు..?

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్23:(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పరిధిలోని భీమనపల్లి గ్రామంలో వారం రోజులుగా తాగేందుకు నీళ్ల లేక త్రీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాహాన్ని తీర్చుకునేందుకు బిందెడు నీళ్ల లేక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఈ భీమనపల్లి గ్రామంలో ప్రస్తుతం ఉన్న 450 గృహాలు ఉన్నాయి. ఇందులో 1727 మంది ఉన్నా జనాభాకి ఒకే ఒక వాటర్ ఫిల్టర్ ఉండడం విడ్డూరం. కానీ ఇప్పుడు అది కూడా మోటర్



పాడవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో పక్క ప్రాంతమైన పోచంపల్లి నుంచి ట్యాంకర్ల సహాయంతో నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడండి. అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టింపు లేనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండి పడుతున్నారు. తక్షణమే సంబంధించిన అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు పటిష్ట కార్యాచరణ: అదనపు కలెక్టర్ డి.వేణు

రామగుండం సెప్టెంబర్ 23,(నిజం న్యూస్)దశల వారీగా వరి కోతలు జరిగేలా చర్యలు.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు ట్యాగ్ చేయాలి.ధాన్యం కొనుగోలు అంశంలో వ్యవసాయ శాఖ పోషించాల్సిన పాత్ర పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్.వానాకాలం 2025 సీజన్ ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు వ్యవసాయ శాఖ పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు అంశంలో వ్యవసాయ శాఖ పోషించాల్సిన పాత్ర పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా..అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం 2025 సీజన్ పంట కొనుగోలు సమయంలో సన్న రకం ధాన్యానికి కనీసం మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతకు సంబంధించి ఏమైనా వివాదాలు తలెత్తితే వ్యవసాయ విస్తరణ అధికారులు పరిష్కరించాలని,అదే సమయంలో సన్న రకం ధాన్యం నాణ్యత ను మండల వ్యవసాయ అధికారులు పరిష్కరించాల్సి ఉంటుందని అదనప కలెక్టర్ తెలిపారు.

కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీని తగ్గించుటకు గాని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు ఇస్తూ ఒకే సమయంలో కాకుండా దశలవారీగా వరి కోతలు చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వరి కోతలు క్రమ పద్ధతిన జరిగేలా చూడాలని, కోతల సమయంలో హార్వెస్టర్లు 18 కంటే ఎక్కువ ఆర్.పి.ఎం నడిచేలా చూడాలని తద్వారా కోతల సమయంలోనే



తాలూ చేత వంటి పదార్థాలు ధాన్యం నుండి వేరే చేయవచ్చని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారికి ట్యాగ్ చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గించేందుకు రైతుకు టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా చూడాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఎండబెట్టి టోకెన్ల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని అన్నారు.కౌలు రైతులు పేద రైతులు చిన్నచిన్న కమతాలను సాగు చేస్తున్న రైతులు, ప్రభుత్వ భూములలో అటవీ భూములలో పంటలు పండించే చిన్న కారు రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వ లేరని,వ్యవసాయ విస్తరణ అధికారులు ఈ అంశాన్ని పరిశీలించి తగు ధ్రువీకరణ పత్రంతో 50 క్వింటాళ్ల వరకు ధాన్యం కొనుగోలు చేపట్టవచ్చని,50 క్వింటాళ్ళకు మించి నట్లయితే సంబంధిత మండల వ్యవసాయ అధికారి ధ్రువీకరించాల్సి ఉంటుందని అన్నారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,మండల వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను ప్రభుత్వం,యాజమాన్యం ఎన్నికైన సంఘాలు మోసం చేశాయి..

రామగుండం సెప్టెంబర్ 23, (నిజం చెపుతాం) టీబీజీకేఎస్ నాయకులు..సింగరేణి కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మరియు కంపెనీ యాజమాన్యం. ఏఐటీయూసీ.ఐ ఎన్ టి యు సి.కార్మిక సంఘాలు కలిసి నమ్మించి మోసం చేశాయి.సంస్థకు గత ఏడాది కన్నా ఎక్కువ లాభాలు వచ్చాయి. కార్మికులు కూడా తమకు ఎక్కువ డబ్బులు వస్తాయి అని ఆశపడ్డారు.కానీ ప్రజాభవన్ లో.. అట్టహాసంగా మీటింగ్ పెట్టి కార్మికులను మోసం చేసింది కాంగ్రెస్ సర్కార్.గత ఏడాది ఈసారి రెండుసార్లు కొంత పక్కన పెట్టి వాస్తవ లాభాలు పంచకుండా,మోసం చేసింది.గత ఏడాది 4,701 కోట్ల లాభాల్లో 2289 కోట్లు సంస్థ విస్తరణ పేరిట పక్కన పెట్టి,2412 కోట్లలో 33 శాతం ఇచ్చింది.అంటే 796 కోట్లు మాత్రమే పేరుకు 33 శాతం అంటూ..16.9 శాతం మాత్రమే కార్మికులకు వర్తించింది.ఈసారి 2024-2025 సంవత్సరానికి వాస్తవ లాభాలు 6394 కోట్లు వస్తే అందులో నుండి,4034 కోట్లు సంస్థ విస్తరణ కోసం పక్కన పెట్టి 2360 కోట్లలో నుండి 34 శాతం ప్రకటించింది.అంటే 802 కోట్లు మాత్రమే అంటే ఈసారి కూడా..34 శాతం అంటూ..12.8 శాతం మాత్రమే కార్మికులకు చెల్లించనున్నారు. ఇప్పటికైనా సింగరేణికి వచ్చిన నికర





లాభాలపైన,35 శాతం వాటా ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం.సింగరేణికి వచ్చిన లాభాల వాటా లో కార్మికులకు జరిగిన అన్యాయానికి నిరసనగా..జీడీకె 11 లైన్ గని పై,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికుల పక్షాన నల్ల బ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో..టీబీజీకేఎస్ నాయకులు మోదంపల్లి రాజేశం,వాసర్ల జోసెఫ్,అంబటి శ్రీనివాస్,పల్లె సురేందర్,రేండ్ల రవి,చంద్రు శ్రీనివాస్, కోటిలింగం,ఆకారపు వంశీ,సతీష్,భరత్, చంద్రకాంత్ గౌడ,కృష్ణ, సందీప్,మహేష్, తదితరులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన చైర్మన్

జడ్చర్ల సెప్టెంబర్ 23, (నిజం చెపుతాం) ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం క్యాంప్ ఆఫీస్ లో 19 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు కాంగ్రెస్ నాయకులు బుక్క వెంకటేశం,మాలిక్ షాకీర్, బూర్లవెంకటయ్య,నిత్యానందం,అశోక్ యాదవ్, మీనాజ్, సర్ఫరాజ్, ఆనంద్, నర్సింహా యాదవ్ వెంకటయ్య, ఖాజా, లక్ష్మమ్మ మరియు కౌన్సిలర్ రమేష్ పాల్గొన్నారు.



# ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుంది..





**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

రామగుండం సెప్టెంబర్ 23, (నిజం న్యూస్)ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా.. ఏర్పాటు చేసిన మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో పాల్గొన్న డి.ఎం.హెచ్.ఓ.ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుందని,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు.మంగళవారం ఆయుర్వేద దినోత్సవం అని పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి గార్డెన్,లో ఏర్పాటుచేసిన,ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జి.ఎన్.అరుణ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ద్వారా.. దాదాపు 470 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు దగ్గు జలుబు మలబద్ధకం ఆసిడిటీ, బిపి కిడ్నీ లో రాళ్లు వాత రోగులు జ్వరాలు ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధులను చూడడం జరిగిందని అన్నారు. ఆయుర్వేద ప్రాముఖ్యత,వివిధ రకాల మొక్కలు మూలికల గురించి వివరిస్తూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని,శరీరం పైన ఎలాంటి దుష్ప్రభావం చూపదని, ఆయుర్వేదం వైద్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ విద్యాసాగర్,వైద్యులు మహేష్,అమర్నాథ్, ప్రభాకర్,దివ్య, నిహారిక,మారుతి, శిరీష ఫార్మాసిస్టు లు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు - కొత్త కమిటీ ఎన్నిక





**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి**

**- అక్రిడేషన్, హెల్త్ కార్డులు తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 23(నిజం న్యూస్)జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా ముందుండాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం, మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించడం అత్యవసరమని తెలిపారు. అలాగే జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సంఘం నిర్ణయాలు సమిష్టిగా ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యక్తిగత కమిటీలు ఏర్పరిస్తే అవి చెల్లవని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో ఏర్పడిన ఈ కమిటీనే చెల్లుబాటు అవుతుందని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు త్వరలో ప్రభుత్వం అవార్డులు అందజేయడానికి నిర్ణయించిందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బసవపున్నయ్య అన్నారు.రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయడంతో పాటు తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. వరంగల్ ఇన్‌ఛార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ టి డబ్ల్యూ జె ఎఫ్ అనేది వర్కింగ్ జర్నలిస్టుల సంఘమని, తన సభ్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. జీ. రఘు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు, స్థలాలు, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాసభలో పలు తీర్మాణాలు ఆమోదించబడ్డాయి.ఈ విధంగా ఘనంగా జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు, యూనియన్ ఐక్యత, ప్రజా సమస్యలపై వార్తల ప్రాధాన్యతపై ఏకగ్రీవంగా తీర్మాణాలు ఆమోదించబడ్డాయి. జర్నలిస్టుల కోసం పోరాడే వేదికగా టి డబ్ల్యూ జె ఎఫ్ మరింత బలపడాలని నిర్ణయించుకున్నారు.

# స్వస్థ నారి-శశక్త్ కుటుంబ్ అభియాన్ లో వైద్య శిబిరం

**- పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించిన డా. బిందు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 23(నిజం న్యూస్)స్వస్థ నారి శశక్త్ కుటుంబ్ అభియాన్ కార్యక్రమం భాగంగా నర్సంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెడికల్ కాలేజీ నర్సంపేటకు చెందిన పిల్లల వైద్య నిపుణులు డా. బిందు హాజరై పిల్లలను పరీక్షించి, అవసరమైన మందులు అందజేసి తగిన సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయడం ఎంతో అవసరమని సూచించారు. సీజనల్ వ్యాధులు జలుబు, దగ్గు, జ్వరం, నిమోనియా వంటి సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా నిపుణ వైద్యులను సంప్రదించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. సరైన పోషకాహారం పిల్లల ఎదుగుదలకు పునాది



అవుతుందని, పిల్లలకు శీతల పానీయాలు, ఐస్‌క్రీములు, స్వీట్స్ మరియు బయట ఆహారం ఇవ్వడం మానుకోవాలని తల్లిదండ్రులను హెచ్చరించారు.కార్యక్రమంలో డాక్టర్ సునీత, వైద్య సిబ్బంది దామోదర్ రెడ్డి, దేవిక, చిన్ని, హేమలత, కనకలక్ష్మి, శ్రీనివాస చారి, భాస్కర్, హరికిషన్ తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగాలకు తుది మెరిట్ జాబితా

మహబూబాబాద్, సెప్టెంబర్.23, టౌన్ రిపోర్టర్(నిజ%శీ% న్యూస్)జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో జాతీయ ఆరోగ్యమిషన్ (ఎన్.హెచ్.ఎం) పథకంలో భాగంగా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు గతంలో నిలిపివేసిన ఎం.ఎల్. హెచ్పీ, ఎం.హెచ్.ఎన్. స్టాఫ్ నర్స్, ఎన్సీ.డీ స్టాప్ నర్స్ పోస్టులకు జాబితాలో ఉన్న అభ్యర్థుల తుది మెరిట్ జాబితా మరియు షార్ట్ లిస్ట్ 1:3 నిష్పత్తిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం జిల్లా సెలక్షన్ కమిటీ ఎంపిక చేయడం జరిగిందని షార్ట్ లిస్ట్ లో సెలెక్ట్ అయిన అభ్యర్థులు మాత్రమే తేదీ 26.09.2025 రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉదయం 10.00 గంటలకు ఒరిజినల్ సర్టిఫికేట్ తో వెరిఫికేషన్ కి రాగలరని అదేవిధంగా వెబ్సైట్ లో తుది మెరిట్ జాబితా మరియు షార్ట్ లిస్ట్ లో 1:3 (ఆర్ఆర్) ప్రకారం అభ్యర్థుల జాబితా ను పొందుపరిచినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిదంగా పై జాబితాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యలయంలో ప్రదర్శించినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



# నల్ల గుంట చెరువును పరిశీలిస్తున్న చైర్మన్



జడ్చర్ల సెప్టెంబర్ 23, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో నల్ల గుంట చెరువును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మరియు జి లక్ష్మారెడ్డి కమిషనర్ మరియు శ్రీ కోనేటి నరసింహులు, శ్రీ వెంకటేష్, ఎర్రనందు నాయకులు పాల్గొన్నారు బతుకమ్మలు నిమజ్జనం చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు

# నక్షత్ర హెూటల్ దగ్గర జరిగిన గొడవలో గాయపడిన కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు



జడ్చర్ల సెప్టెంబర్ 23, (నిజం చెపుతాం) నిన్న నక్షత్ర హెూటల్ దగ్గర జరిగిన గొడవలో గాయపడిన అమ్మాయి తండ్రి జడ్చర్ల 100 పడకల దవాఖానలో చికిత్స పొందుతున్నడు, డా ప్రశాంతిని గాయపడిన వారి పరిస్థి అడిగి తెలుసుకున్నారు, గాయ పడిన వారిని ఈ రోజు పరామర్శించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు. వారు మాట్లాడుచు సమాజంలో ఇట్లాంటి గొడవలు జరగడం బాధాకరం అన్నారు.ఆడపిల్లలు బయట తిరగలంటే ఇబ్బందులు ఎదురవ్వడం బాధాకరం అన్నారు. అందరి ముందు అమ్మాయి కుటుంబీకుల మీద దాడిచేయడం అన్యాయం అన్నారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వారిని పరామర్శించిన కొడుగల్ యాదయ్య. ప్రణిల్ చందర్. కరాటే శ్రీను. శేఖర్.అబసలి వెంకటయ్య. రమేష్.ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**- ఈ శ్రమ్ కార్డు విధి విధానాలు వెల్లడించాలి**
**- ఆల్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 23 (నిజం న్యూస్)కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జగన్నాధం భవనంలో ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా 3వ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభం సందర్భంగా సీఐటీయూ జేండాను సీనియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఆవిష్కరించారు. మహాసభకు అంబటి వీరాస్వామి, బత్తుల వెంకన్న అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభలో అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం రాములు ప్రసంగిస్తూ అన్ని రకాల సరుకుల ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషించే హమాలీ కార్మికుల శ్రమను పాలకులే దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉ ద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్రం ఈ శ్రమ్ కార్డులు ఇచ్చి విధి విధానాలపై అవగాహన కల్పించచక పోవడం వలన ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యల సాధనకై కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రసంగించారు.నూతన జిల్లా కమిటీ ఎన్నిక అనంతరం హమాలీ యూనియన్ జిల్లా కమిటీని 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కుంట ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరికుంట్ల నాగన్న, కోశాధికారిగా ప్రవీణ్ ఉ పాధ్యక్షులుగా అంబటి వీరాస్వామి, బత్తుల వెంకన్న, వెన్ను మోహన్, అల్లం రాములు సహాయ కార్యదర్శులుగా పతంగి పురుషోత్తం, మల్లయ్య, జంపయ్య, వెంకన్న, రవిలు ఎన్నికైనారు. ఈ మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, నాయకులు వల్లాల వెంకన్న, జల్లే జయరాజు, బాబుగౌడ్, హమాలీ యూనియన్ నాయకులు సోమిరెడ్డి, క్రాంతి, బాలు, యాకన్న, సత్యం, సురేష్, మల్లయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత దీక్షలు తీసుకున్న యువకులు



మిడ్జిల్ సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం ) దసరా అమ్మవారి మొదటి అవతారం రెండవ రాజు గాయత్రి దేవి అవతారం దసరా నవరాత్రులు దేవి నవరాత్రి సందర్భంగా దుర్గామాత దీక్షలు తీసుకోవడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శ్రీను అయ్యగారు సంతోష్ అయ్యగారు శంకర్ రాజేష్ హరి గౌడ్ నరేందర్ సతీష్ గౌడ్ ప్రశాంత్ నాగయ్య కుమార్ గౌడ్ చంటి మణికంఠ రాఘవేందర్ పాల్గొన్నారు

# ఎన్‌హెచ్ఆర్‌సి ( ఎన్జీవో ) తరపున టౌన్ సిఐకి సన్మానం

నకిరేకల్ సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం ) మంగళవారం నకిరేకల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున టౌన్ సిఐ నీ సభ్యులందరం కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మ ఎన్జీవో సంబంధించినటువంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు ఇలాంటి సంస్థలు ఉండడం ప్రజలకు ఎంతో ఉపయోగకరం అని చెప్పారు అదేవిధంగా నకరేకల్ టౌను మరియు పరిసర గ్రామాలకు చిన్నపిల్లల అనాధాశ్రమం ఏర్పాటు చేస్తే బాగుంటది అని చెప్పడం జరిగింది. మా సంఘానికి ఎల్లవేళలా తోడుంటానని తన వంతు అయిన సహకారాన్ని అందజేస్తానని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఉ మ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు షేక్ మోదిన్ పాషా జనరల్




సెక్రెటరీ రావిర్యాల జగన్, మహిళా వింగ్ అధ్యక్షురాలు తలారి సుజాత మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ మాచర్ల స్వామి దామనూరు సత్తయ్య పాల్గొన్నారు

# ఇన్నేళ్లు ప్రజలపై జీఎస్టి భారం మోపి ఇప్పుడు మోడీ బిజెపి సర్కార్ సంబరాలు అనడం విడ్డూరం






**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 23 నిజం న్యూస్ ) నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కౌన్సిల్ సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వెలుగు శ్రావణ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లు ప్రజలపై జిఎస్టి భారం మోపి ఇప్పుడు సంబరాలు అనడం విడ్డూరం అన్నారు గత పది ఏళ్లలో పన్నుల పేరు మీద టాక్స్ ల పేరు మీద దేశ ప్రజలపై కోట్ల రూపాయల భారం వేసి ఇప్పుడు సంబరాలు చేసుకోవడం అని మోడీ అనడం సిగ్గుచేటు అన్నారు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాడన్నారు దేశ సంపదను ఆదాని అంబానీ లకే దోచిపెడుతున్నాడు అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నాడు అన్నారు పదేళ్ల మోడీ పాలనలో దేశ ప్రజలందరూ సంతోషంగా లేరన్నారు మోడీ శకం పూర్తవుతుందని అందుకే జిఎస్టి వీరా సంబరాలు చేసుకోవాలని కల్లబొల్లి మాటలు చెబుతున్నాడు అన్నారు మోడీ నిజస్వరూపం దేశ ప్రజలకు తెలిసిపోయిందని ఇక మోడీ పతనం తప్పదు అన్నారు రాష్ట్రాలకు యూరియా సరఫరా కోటా ప్రకారం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడన్నారు ముఖ్యంగా తెలంగాణలో రైతులను నడ్డి విరిచిన మోడీ పతనం ప్రారంభమైందన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల ఆంక్షలు సడలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు ఎంతోమంది అర్హులు కోరీల పేరుతో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు ఉన్న కూడా కట్టలేకపోతున్నారని అధికారులు ముఖ్యంగా ప్రభుత్వం ఆంశాలను ఎత్తివేసి జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలన్నారు సెప్టెంబర్ 25న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం రోజున బతుకమ్మ 5వ రోజు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం ముందట ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహిస్తున్నట్టు వేలాదిగా ప్రజలు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు మానుకోట మున్సిపాలిటీ లో పారిశుధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉన్నాయని పండుగలు నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని ప్రధాన ఏరియాలలో లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ వీరవెల్లి రవి , ఎండి మహమూద్ ఆబోతు జలగం ప్రవీణ్ మంద శంకర్ ఎర్రో జు పద్మ నాంచారి దాసు చిట్టి మల్ల రామచంద్రు బేతమల్ల శ్రీనివాస్ అల్లి వేణుగోపాల్ రెడ్డి దిడ్డి నరసయ్య సింగు శ్రీనివాస్ తోట రమేష్ ఉస్మాన్ తండ శ్రీనాథ్ బొమ్మన లాలు బల్లెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొండకల్ శంకర్ గౌడ్ కు నివాళి...


శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారులు, అప్పటి శేరిలింగంపల్లి ఇంచార్జి టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ రాజకీయ గురువు కీర్తిశేషులు కొండకల్ శంకర్ గౌడ్ 11 వ వర్ధంతి సందర్భంగా ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నివాళ్ళు అర్పించారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు శంకర్ గౌడ్ సేవలు మరువలేనివి గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో అంజమ్మ, రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్, బాలమణి, తాహెర్, మాధవి ,బురాన్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం...

**- హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న యేసు**

తల్లాడ సెప్టెంబర్ 23 (నిజం చెప్తాను) ఈరోజు హైదరాబాద్ నాంపల్లి ఆరోరా ఎంసీఏ కాలేజీ ప్రిన్సిపాల్ మేడం మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మేడం తో పది నిమిషాలు మాట్లాడటం జరిగినది చట్టాలపై అవగాహన పోక్సో చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు బాల్య వివాహ చట్టం సమాచార హక్కు చట్టం వినియోగదారులకు చట్టం తదితర చట్టాలపై అవగాహన కార్యక్రమము పెట్టుటకు అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే అవకాశం ఇచ్చినటువంటి ప్రిన్సిపాల్ మేడంకి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు అదేవిధంగా అక్టోబర్




10 తారీఖున అవకాసం ఇచ్చినారు అందుచేత తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు యొక్క ప్రోగ్రాం కి తప్పనిసరిగా రాగలరు అని కోరుచు న్నాము

# సీఎంఆర్ఎఫ్ 60,000 రూపాయల చెక్ లబ్ధిదారునికి అందజేత

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 23/నిజం చెపుతాం న్యూస్:ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 60,000/- రూపాయల చెక్కును నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి లబ్ధిదారు షేక్ సమీర్ బాబాకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల లోని మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. పేదలు వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని, అలాంటి కష్ట



కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ పాండు నాయక్, ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, చింతమల్ల సైదులు ,లక్ష్మయ్య ,మెండే జాను తదితరులు పాల్గొన్నారు.

# దసరా కప్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

**- పోటీలను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే**

భద్రాచలం సెప్టెంబరు 23 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దసరా సెలవుల నేపథ్యంలో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీఆధ్వర్యంలో..నిర్వహిస్తున్న దసరా కప్ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, బౌలింగ్ చేసి, ప్రముఖ ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ బ్యాటింగ్ చేసి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భద్రాచలం పట్టణంలో క్రికెట్ క్రీడ అభివృద్ధికి నిర్వాహకులు చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ నెల 23 నుంచి 29 వరకు క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది.ఈ టోర్నమెంట్ లో హైదరాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం తదితర 5 జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల చరణ్ తేజ తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ ఎస్.కే అజీము,స్థానిక ఎం.ఎల్.ఏ ప్రోగ్రాం ఇంచార్జి నవాబ్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.





# విద్యా సంస్థలకు సొంత భవనాలు

**- విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి**
**- వనపర్తి రాజగారి బంగ్లా (పాలిటెక్నిక్) అభివృద్ధికి అంగీకరించిన ముఖ్యమంత్రి**
**- త్వరలోనే తీరనున్న అద్దె భవనాల ఇబ్బందులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం)మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వనపర్తి లోని విద్యాసంస్థలన్నింటినికి సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ పాలిటెక్నిక్ కళాశాల వెనుక గల వసతి గృహాల అభివృద్ధి పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణానికి వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సొంత భవన నిర్మానం తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణానికి మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవన నిర్మాణాలకు త్వరలోనే జీవో లు జారీ కానున్నట్లు ఆయన తెలిపారు.

# నర్సంపేటలో ఘనంగా మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**- జి ఎస్ టి తగ్గింపు పండుగ కానుక %-% రాణా ప్రతాప్ రెడ్డి**
**- పేదలు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి కుటుంబాలకి మోదీ ప్రభుత్వ నిర్ణయం ఉ పశమనం**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 24 నిజం న్యూస్ దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు జి ఎస్ టి తగ్గింపు చేసిన సందర్భంగా నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ప్రధాన అతిథిగా భాజపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ %-%మోదీ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేలా %+ూ%లో భారీ తగ్గింపులు చేసింది. 28% నుంచి 18%, 18% నుంచి 5%, 12% నుంచి 5%, అలాగే 18% నుంచి 0% వరకు పన్ను తగ్గింపులు సాధారణ ప్రజలకు పండుగ కానుకగా మారాయని పేర్కొన్నారు.ఇంటి ఖర్చులు తగ్గి గృహిణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రైతుల ఖర్చులు తగ్గి, ఆదాయం పెరగనుందని వివరించారు.దినసరి అవసరాల వస్తువుల ధరలు తగ్గడం పేద కుటుంబాలకు వరమని అన్నారు.విద్యార్థులపై భారం తగ్గిందని, మధ్యతరగతి కలల వాహనాలు చేరువయ్యాయని వివరించారు.ఎం ఎస్ ఎం ఈ ఎస్ కి సులభమైన రీఫండ్ సిస్టమ్, ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ వంటి సంస్కరణలు మేలని చెప్పారు."మోదీ ప్రభుత్వం నిజాయితీ గల, ప్రజా సంక్షేమ ప్రభుత్వం. పన్నుల భారం తగ్గించి దేశం మొత్తానికి ఉపశమనం కలిగించింది" అని రాణా ప్రతాప్ రెడ్డి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, జిల్లా నాయకులు కునమల్ల పృథ్వీ, బీజేవైఎం నాయకులు అచ్చ దయాకర్, జూలూరి మనీష్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్య, సీనియర్ నాయకులు, మండల%-%పట్టణ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# భద్రకాళీ మాత శరనవరాత్రిఉత్సవాలు



జడ్చర్లసెప్టెంబర్ 23(నిజం చెపుతాం)గౌరీ శంకర్ కాలనీ మంటపంలో శ్రీ భద్రకాళి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనవి కలశ స్థాపన చెయ్యడం అయినది మంగళవారం అమ్మవారు భద్రకాళి మాత అవతారంలో మనకు దర్శనమిచ్చినారు 8 మంది పైగా స్వాములు భద్రకాళి మాత దీక్ష తీసుకున్నారు ఈసారి అమ్మవారు ఉత్సవాలు ప్రత్యేకంగా 11 రోజులు జరుగుతాయి ఇలాంటి ఈ 11 రోజు ఉత్సవాలు 50 సంవత్సరాలకు ఒకసారి వస్తాయి ఈ 11 రోజుల్లో అమ్మవారు 11 అవతారాలతో మనకు దర్శనం ఇస్తారు అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని మనవి కని శెట్టి కిరణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో అభిషేకాలు పూజా కార్యక్రమాలు జరుగుచున్నవి ఈ కార్యక్రమంలో బాద్మి రవిశంకర్ సతీమణి డాక్టర్ విజయలక్ష్మి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తగ్గించిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో వస్తువుల ధరలు తగ్గించాలి




ఆలేరు, సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం)2017 నుండి ప్రజల సొమ్ముని %+ూ% పేరుతో దోచుకున్న కేంద్ర ప్రభుత్వం ఇటీవల %+ూ% లో మార్పులు చేసింది. సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి తెచ్చిన నూతన %+ూ% విధానం ప్రకారం, కిరాణా దుకాణాల్లో నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ గారు డిమాండ్ చేశారు.ఆలేరు న్యూ డెమొక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన బేజాడి కుమార్ గత 8 ఏళ్లుగా ప్రజలపై జీ.ఎస్.టి పేరుతో ఆర్థిక భారం మోపి,జనాల శ్రమను దోచుకున్న కేంద్ర ప్రభుత్వం, తాజాగా జీ.ఎస్.టి లో కొన్ని మార్పులు తీసుకువచ్చింది.బీజేపీ నాయకులు ఇప్పుడీ మార్పులను ప్రచారం చేస్తూ ప్రజలకు మేలు చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు.అదే సమయంలో18% మరియు 12% పన్ను ఉన్న వస్తువులను 5% కు, 5% పన్ను ఉన్న వస్తువులను 0% కు తగ్గించినట్లు కేంద్రం ప్రకటించినా,వ్యాపారులు మాత్రం ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించడం లేదు.దసరా పండుగ ముందు కిరాణా వస్తువుల డిమాండ్ పెరుగుతున్న సమయంలో పాత ధరలకే విక్రయించడం వల్ల ప్రజలు నష్టపోతున్నారు.ధరలు తగ్గించడం వల్ల సాధారణ, మధ్యతరగతి,పేద ప్రజలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుంది.కాబట్టి వ్యాపారులు నిబంధనలకు కట్టుబడి వెంటనే ధరలను తగ్గించాలి. లేనిపక్షంలో, పీ.వై.ఎల్ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని బేజాడి కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరుకొడు సిద్దేశ్వర్,కార్యదర్శి సాదుల శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు,చెకిలం వెంకటేష్,సహాయ కార్యదర్శులు వడ్లకొండ నాగరాజు,చిరబోయిన బాలకృష్ణ,జిల్లా నాయకులు కుండే బీరయ్య,చెకిలం కుమారస్వామి,దడిగే కృష్ణ,ఆకుల కృష్ణ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక తహసిల్దార్ కి చేనేత రుణమాఫీ గురించి వినతి అందజేసిన పద్మశాలి చేనేత కార్మికులు



సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత జన సమాఖ్య జిల్లా శాఖ సంగిశెట్టి లక్ష్మీనారాయణ,ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్,కి చేనేత కార్మికులు అందరూ కలిసి చేనేత రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత కార్మికుల నేసిన వస్త్రాలు అమ్ముడుపోక పూట గడవక డు పేదరికంలో జీవిస్తున్నారని,తక్షణమే చేనేత కార్మికుల బ్యాంకుల రుణాలను మాపీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పత్రికా విలేఖరి సింగం కృష్ణ,గంజి వెంకటేశం,ఏలే నరసింహ్మ,విడం వెంకటేశం,పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,వంగరి వెంకయ్య,చేనేత కార్మికులు,తదితరులు,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటాం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్23,(నిజం చెపుతాం)కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైకని నరేందర్ యాదవ్,ఇటీవల రోడ్డు ప్రమాదం తో తీవ్ర గాయాల పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న చలమల్ల కృష్ణారెడ్డి 20,000 ఇరవై వేల,రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య,సీనియర్ నాయకులు చిలివేరు నరసింహ,చెక్క నర్సింహ,మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందే నరేష్ యాదవ్,చింతల లింగస్వామి,తదితరులు,తదితరులు,పాల్గొన్నారు.

# పరిపాలన అభివృద్ధిలో మహిళా సాధికారత పై అవగాహన




బోనకల్ సెప్టెంబర్ 23 నిజం చెపుతాం లక్ష్మీపురం పంచాయతీ లో యువ నాయకుల శిక్షణ కార్యక్రమం డాన్ బోస్కో సేవా కేంద్ర స్వచ్ఛంద సంస్థ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ,గోవిందపురం నుంచి 30 మంది యువ నాయకులు, పాల్గొన్నారు ,సౌజన్య రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు , సౌజన్య మాట్లాడుతూ యువకులు నాయకులు గా సమాజంలో పరిపాలనలో భాగస్వామ్యం అవడం ద్వారా వారి యొక్క సాధికారతకు దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోస్కో సేవా కేంద్ర రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన. అంబేద్కర్ మాట్లాడుతూ గ్రామంలో మహిళ అన్ని విధాలుగా పురుషులతో సమానంగా పోటీపడే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు అంతేకాకుండా పురుషులతో సమానంగా మహిళలు కూడా వారి యొక్క రాజకీయ ఎదుగుదలకు దోహదపడాలని అదేవిధంగా, ఎన్నికైన మహిళ పరిపాలనలో కూడా ముందుకు వస్తూ సమాజాన్ని మార్పు తీసుకురావాలని తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో లింగ సమానత్వం లింగ సున్నితత్వం పై మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యుతసమాజంలో మహిళ యొక్క భాగస్వామ్యం కుటుంబం నుంచి సమాజంలో ఏ విధంగా వస్తుందో వివరించారు, అంతేకాకుండా పంచాయతీరాజ్ వ్యవస్థలు మహిళా రిజర్వేషన్ గురించి ఈ శిక్షణలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫెక్ట్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కరుణ మహిళలను ఉద్దేశించి వివిధ రకాల మహిళా పాటలు పాడుతూ విచ్చేసిన మహిళా నాయకులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమం లో కుమారి శిరీష తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాన్ బోస్కో సేవా కేంద్ర గ్రామస్తులు పాల్గొని ఒకరోజుశిక్షణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు .

# కలకోట ఎస్సి నీటి ఎత్తిపోతల పధకాన్ని పునరుద్ధరించాలి

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్ :సెప్టెంబర్ 23 నిజం చెపుతాం కలకోట ఎస్సి నీటి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు స్థానిక రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో హై స్కూల్ దగ్గరలో రాళ్లవాగు ఒడ్డున రైతులు కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నీటి ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉందని అన్నారు. పంటలకు నీరందక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద సుమారు 600 ఎకరాలు విస్తీర్ణం సాగులో ఉ ందని, సన్నా చిన్నకారు రైతులు కావడంవల్ల పంపుసెట్ల ద్వారా నీరు పెట్టుకోవడానికి ఖర్చు ఎక్కువ అవుతుందని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వము భూగర్భ పైపులను ఏర్పాటు చేసి రైతులు అవసరాలకు అనుగుణంగా నీటిని మళ్లించుకోవడానికి నీటి కుండుల్ని ఏర్పాటు చేశారని, గుత్తేదారు నాసిరకం పైపులను తక్కువ లోతులో వేయడం ద్వారా భూగర్భంలో పైపులు పాడైపోయి నీరు ఎక్కడికక్కడకే పంట పొలాల మీదకు వస్తున్నడంతో కొన్ని పంటలు నీటి ఉలక బారిన పడి, దిగుబడి తగ్గిన సందర్భాలు అనేక ఉన్నాయన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి పైపులు పాడైపోవడం వల్ల నీటి సరఫరా జరుగక చేతికొచ్చిన పంట నోటికాడికి అందడం లేదని అన్నారు. గతంలో అనేక పర్యాయములు అధికారులకు వినతి పత్రములు ఇచ్చినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని స్థానిక ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సముచిత స్థానాన్ని ఇచ్చి అన్ని రంగాల్లో ఆదుకుంటున్నట్లుగా స్థానిక రైతాంగ సమస్యను గుర్తించి లిఫ్ట్ ఇరిగేషన్ పైపులైను పునరుద్ధించాలని, పాడైపోయిన మిషనరీ ను తనిఖీ చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాస్ రావు, మత్స్య శాఖ చైర్మన్ బలుగూరి అచ్చయ్య, సిపిఐ నాయకులు మాతంగి జనార్దన్ రావు బల్లోరి రాకేష్, స్థానిక రైతులు ఆనందరావు(బుజ్జి), , తోటపల్లి దావీదు, కుదుపుగంటి గోపి, గద్దల శేషారావు, బెంజి, సుధాకర్ రావు పలువురు రైతులు కోరుతున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా శ్రీనగర్ కాలనీ 45వ డివిజన్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్, నగర మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యం అని, ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రత్యేక కృషి చేస్తున్నానని తెలిపారు.బాలహనుమాన్ మందిరం పక్కన ఉన్న అండర్ బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరి వాహనదారులకు ఇబ్బందిగా మారుతోందని, దాన్ని తక్షణమే మరమ్మతు చేసి కొత్త బ్రిడ్జ్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు లేకుండా మున్సిపల్ సిబ్బంది పూడికలు తీయాలని, అవసరమైతే కొత్త డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కమిషనర్కు సూచించారు.నిజామాబాద్ కార్పొరేషన్ పారిశుధ్యంలో రాష్ట్రంలో ముందంజలో నిలవాలంటే అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వీధి దీపాలు ఏర్పాటు, బీటీ %ు% సీసీ రోడ్లు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, కల్వర్టులు వంటి అభివృద్ధి పనులకు వంద కోట్ల ఫండ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.రాత్రిపూట ఆకతాయిలు సృష్టిస్తున్న సమస్యపై పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని ఏసీపీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ (ఏ. ఈ) పావని, బీజేపీ నేతలు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ అమ్మవారు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 23 (నిజం చెబుతాంఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరిగాయి మంగళవారం రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు ఘనంగా లలిత పారాయ%శీ% కుంకుమార్చనలను అందుకుంది అనంతరము భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు బొప్పన కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్,రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 3 లో 8.5 లక్షల రూపాయలతో, బ్లాక్ 2 లో 9.5 లక్షల రూపాయలతో, అశోక్ నగర్ కాలనీ లో 16 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సతీష్, స్థానిక నాయకులు, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు దేవీ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

### - జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం)దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ లి ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు దుర్గా దేవీ నవరాత్రి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 156 దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలంతా దేవి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. దుర్గామాత విగ్రహాల దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంటపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24లి7 ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తనిఖీ చేయు సమయాలలో ఆర్గనైజర్స్ సహకరించాలని కోరారు. దుర్గామాత పూజలకు, సందర్శనానికి వచ్చే ప్రజలకు మహిళలకు, యువతులకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్స్ ఏర్పాటు చేయాలని, మంటపాల దగ్గర కరెంటు వైర్లతో ప్రాబ్లం లేకుండా వైర్లు కిందకు వేలాడకుండా జాగ్రత్తలు పాటించాలని, మంటపాల దగ్గర ఏలాంటి అగ్ని ప్రమాదలు జరగకుండా ఫైర్ సేఫ్టీ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాద నివారణ గురించి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా రెండు బకెట్ల నీళు ,, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాలు దగ్గర, కాలనీలో నిర్విరామంగా పోలీసు పెట్రోలింగ్, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మంటపాల దగ్గర వాలంటీర్స్ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా కొత్తగా, అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఉత్సవాల్లో టపాసులు నిషేధించడం జరిగిందని, డి జే లకు ఎలాంటి అనుమతి లేదు అని, చిన్నపాటి లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాత్రి 10 గంటల వరకు స్పీకర్లను బంద్ చేయాలని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం రోజు వారి వారి అనుకూల ప్రకారం వారికి దగ్గరలో ఉన్న బావులు, చెరువులలో, కాలువలలో మొదలగు చోట్ల వేసేటప్పుడు పెద్దవారు మాత్రమే ముందుకు వెళ్లి విగ్రహాన్నివేయాలని చిన్నపిల్లలని దగ్గరికి చెరువుల దగ్గరకి రానీయరాదని ఎస్పీ గారు సూచించారు. సోషల్ మీడియాలో అనవసర విషయాలు షేర్ చేయరాదని ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదని అలాంటి వారిపై నిఘా ఉంచి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే అసాత్యా పచారాలను ప్రజలు నమ్మరాదని ఎస్పీ గారు తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ గారు కోరారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజ లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 23 (నిజం చెబుతా%శీ%) దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయం, పోచమ్మ దేవాలయం లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో ఉప్పల్ మహంకాళి దేవాలయం ఛైర్మెన్ తెల్కల మోహన్ రెడ్డి ఈగ ఆంజనేయులు భాస్కర్ గుమ్మడవెల్లి కృష్ణ మంద మురళి కృష్ణారెడ్డి, అన్నపు రెడ్డి కృష్ణారెడ్డి, కన్యమైన నరేష్, షాగా శేఖర్ ,కర్ణ ముదిరాజ్,గౌరిగ బీరప తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేయాలి

### -జాడి గంగాధర్ సర్పంచులు ఫోరం జన్నారం మండల అధ్యక్షులు

జన్నారం,సెప్టెంబర్ 23,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో బతుకమ్మ పండుగ సందర్భంగా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపిడిఓ ఉమర్ షరీఫ్ ని కోరడం జరిగిందని సర్పంచుల ఫోరం జన్నారం మండల అధ్యక్షులు జాడి గంగాధర్ అన్నారు.వివరాల్లోకి వెళితే జన్నారం మండలంలోని చాలా గ్రామాలలో భారీ వర్షాల కారణంగా వీధి దీపాలు పాడైపోయి వీధులన్నీ అంధకారంలో ఉన్నాయన్నారు.బతుకమ్మ,దసరా పండగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి వీధి దీపాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.బతుకమ్మ ఆడే ప్రతి దగ్గర లైటింగ్ ఏర్పాటు చేసి మహిళలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.కావున పండుగ సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తెప్పించి వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ ని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ మాలావత్ ప్రేమసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కలసికట్టుగా పని చేద్దాం.. విజయాన్ని సాధిద్దాం





### - శ్రీనగర్ డివిజన్ ఇంచార్జ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ రమణ
### - యూసఫ్ గూడ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ డివిజన్ బూత్ స్థాయి సన్నాహక సమావేశం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) యూసఫ్ గూడ డివిజన్(పార్టీ కార్యాలయం) మనమందరం కలసికట్టుగా పని చేసి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయాన్ని సాధిద్దామని శ్రీనగర్ డివిజన్ ఇంచార్జులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ రమణ అన్నారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం యూసఫ్ గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బూత్ స్థాయి ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని, మేము మీపై ఆజమాయిషి చేయడానికి రాలేదని, మీలో ఒకరిగా మీతో పాటు నడుస్తూ మాగంటి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి మాగంటి సునీతమ్మ విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు సాగుదామని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, బూత్ స్థాయి నాయకులు, ఇంచార్జిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం)జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఐఏఎస్ ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ నగర్ మరియు కృష్ణారెడ్డి నగర్ లో 550 మీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్ నీ ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే సానుకూలంగా స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ గారు 2 కోట్ల 85 లక్షల రూపాయ లు మంజూరు చేయడం జరిగింది. మంగళవారం సాయి నగర్ ఆర్చ్ నుండి టి ఎఫ్ ఐ ఆర్ వరకు కాంపౌండ్ వాల్ కృష్ణారెడ్డి నగర్ రోడ్డు నంబర్ 1 రోడ్ నంబర్ 2.ఎస్టిమేషన్ వేయాల్సిందిగా జోనర్ కమిషనర్ ను ఆదేశించగా నేడు అక్కడికి వెళ్ళడం జరిగింది చర్లపల్లి డివిజన్ పరిధిలో ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా కాలనీలు ముంపుకు గురికాకుండా తక్షణ చర్యలు చేపట్టుట గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్

### - గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ సెప్టెంబర్ 23(నిజం చెపుతాం)నెరడిగొండ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు కిసాన్ మోర్చా మండల కార్యదర్శి ఉయిక గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు గస్కంటి సంజీవ్, బిజెపి నాయకులు చెట్పల్లి సంతోష్, రవి గార్లు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ మాట్లాడుతూ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని అనిల్ జాదవ్ నాయకత్వంలోనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందని నమ్మి పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీ విజయడంఖా మోగియ్యనుందని ప్రతీ కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, నాయకులు సాబ్లే సంతోష్ రాథోడ్ రాజశేఖర్, రాథోడ్ సురేందర్, గులాబ్, లక్ష్మణ్, గణేష్ నాయక్, మాజీ సర్పంచ్ మురళి, గోపి, వెంకటరమణ, చవాన్ రాంకుమార్ గార్లతో పాటు తదితరులు ఉన్నారు

# ఆర్జీయూకేటీ-బాసరలో 56వ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన






సెప్టెంబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం )రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), బాసరలో 56వ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడం, యువతలో సేవాస్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ఈ వేడుకలను ఉత్సాహంగా జరిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అంకితభావాన్ని చాటుకున్నారు.ఉదయాన్నే ఉత్సాహభరిత కార్యక్రమాలుఉదయం యోగా కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. శారీరక-మానసిక సమతుల్యతను పెంపొందించే యోగాసనాలను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. తర్వాత విద్యార్థులు, వాలంటీర్లు కలిసి మానవహారాన్ని రూపొందించారు. ఈ మానవహారం దేశభక్తి, ఐక్యత, సేవాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది.ఉపకులపతి దీపప్రజ్వలనసాయంత్రం జరిగిన ప్రధాన కార్యక్రమానికి ఆర్జీయూకేటీ-బాసర గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా దీపప్రజ్వలన జరగడంతో కార్యక్రమానికి శోభ పెరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల కృషిని ఉపకులపతి ప్రశంసించారు. సమాజంలో మార్పు తీసుకురావడంలో ఎన్ఎస్ఎస్ విశిష్టమైనది. విద్యార్థులు విద్యతో పాటు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు.సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయితదుపరి భాగంగా ఎన్ ఎస్ ఎస్ తమ ప్రతిభను వినూత్నంగా ప్రదర్శించారు. నృత్యాలు, పాటలు, చిత్రకళ, నాటికలు మొదలైన సృజనాత్మక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.ప్రత్యేకంగా మహిళా సాధికారతపై రూపొందించిన నృత్య-నాటిక, బాల కార్మిక నిర్మూలనపై ప్రదర్శించిన నాటకం అందరి మనసులను కదిలించాయి. ఈ ప్రదర్శనలు సమాజంలో సున్నితమైన సమస్యలపై అవగాహన కలిగించడంతో పాటు యువతలో సామాజిక బాధ్యతను మేల్కొలిపాయి.వాలంటీర్ల కృతజ్ఞతలుకార్యక్రమం ముగింపు సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉపకులపతికి కృతజ్ఞతలు తెలిపారు. మా ప్రయత్నాలను ప్రోత్సహిస్తూ, ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తున్న ఉపకులపతి సహకారం వల్లే ఈ వేడుక విజయవంతమైంది" అని వాలంటీర్లు హర్షం వ్యక్తం చేశారు.సేవాస్ఫూర్తి ప్రతిబింబంఈ వేడుకలో ప్రతి కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యొక్క నినాదాన్ని ప్రతిబింబించింది విద్యార్థుల్లో ఉన్నతమైన విలువలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం మరింత ప్రేరణనిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

# కార్లలో కాదు..కాలినడకన రండి !!

జన్నారం,సెప్టెంబర్ 23,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని దేవునిగూడా గ్రామ పంచాయతీ పరిధిలోని గడ్డంగూడా వెళ్లే రోడ్డు మరీ అద్వానంగా తయారయ్యింది.కనీసం కాలినడకన వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.గడ్డంగూడా కు చెందిన ఆదివాసులు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం చేయించుకోడానికి జన్నారం రావాలంటే నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది అని వాపోయారు.ప్రభుత్వం మారినా పల్లెల్లో పరిస్థితులు మారలేదనేదానికి నిదర్శనం ఈ చిత్రం.అధికారులు ప్రజాప్రతినిధులు కార్లలో వస్తే సమస్యలు ఏం తెలుస్తాయని కాలినడకన రావాలంటూ మండిపడుతున్నారు.వర్షం పడిన ప్రతీసారి రోడ్డు బురదమయమై పాదాచారుల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు.అధికారులు ఒక్కసారి వచ్చి రోడ్డు స్థితిని చూశారంటే బురదలో జీవనం ఎలా ఉంటుందో తెలుస్తుందని మండిపడుతున్నారు.ప్రజలు ఈ దుస్థితి నుండి విముక్తి కోరుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి రోడ్డు బాగుచేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో టీఏజీఎస్ మండల కార్యదర్శి ఎస్.కె.అబ్దుల్లా,గడ్డం పెద్దరాజన్న,గడ్డం అనిల్,బొర్రా బక్కయ్య,బొర్రా కన్నయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# చందన బోయిన గాంధీ కుటుంబానికి 50 లక్షలు వెంటనే అందించాలి

**- స్వేరో అధ్యక్షులు కోండ్రు**

పాలేరు, సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం న్యూస్ ) రామచంద్రు మిషన్ భగీరథ ఉద్యోగి చందనబోయిన గాంధీ కుటుంబానికి వెంటనే 50 లక్షల రూపాయలు అందించాలి.చందన బోయిన గాంధీ మిషన్ భగీరథ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగంలొ పనిచేస్తున్నాడు. గత ఐదు నెలల నుండి జీతం రాక కుటుంబాన్ని పోసించుకోలేక అనేక ఇబ్బందులకు గురి అయి సమ్మెలో పాల్గొన్నాడు. అయినా ఫలితం లేదు అనే విషయం తెలుసుకొని ఉరీ వేసుకొని చనిపోవడం జరిగింది. దీనికి అంతటికి కారణం ప్రభుత్వమే. అతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు కాబట్టి వారి కుటుంబానికి వెంటనే 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసీయా ఇవ్వాలని పాలేరు నియోజకవర్గం స్వేరోస్ తరుపున ప్రధానముగా డిమాండ్ చేస్తున్నాము.



# ఎస్ఎంపి యూనివర్సల్ స్కూల్లో ఎన్సిసి వార్షిక శిక్షణ...

గండిపేట్, సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం): ఎన్సిసి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించ బడతాయని, స్వీయ క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సామాజిక సేవ తత్పరత మరియు దేశభక్తి సమైక్యత వంటి భావనలు పెంపొందించ బడుతాయని పాఠశాల చైర్ పర్సన్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం జన్వాడ ఎస్ఎంపి యూనివర్సల్ స్కూల్లో ఎన్సిసి వార్షిక శిక్షణ క్యాంపు ప్రారంభోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు కొనసాగుతుందని, ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రారంభించబడిన ఈ కార్యక్రమం లో 700 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. వీరితో పాటు పాఠశాల కరస్పాండెంట్ పట్లోళ్ల చంద్రకళ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వి. శ్వేతా రెడ్డి క్యాంపు చీఫ్ కాల్నల్ ఏఎస్ పాండియన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# అడిగిన వారంలో రోజుల్లో షెడ్ వేయించిన ఆడే గజేందర్ కి ధన్యవాదాలు - బుద్ధికొండ గ్రామస్తులు

నేరడిగొండ సెప్టెంబర్ 23(నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని బుద్ధికొండ గ్రామంలో నేడు నూతన హనుమాన్ మందిరం వద్ద నూతన షెడ్ ను ఈ రోజు ఆడే గజేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. గత వారం రోజుల ముందు బుద్ధికొండ గ్రామస్తులు మరియు యువకులు అందరూ కలిసి మాకు నూతన హనుమాన్ మందిర్ వద్ద రేకుల షెడ్డు అవసరం ఉందని ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లారు వారం రోజులోనే షెడ్ నిర్మించిన ఆడే గజేందర్ కి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు అడిగిన వెంటనే మాకు షెడ్ నిర్మించి ఇచ్చిన ఆడే గజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ మీకు ఎలాంటి అవసరం ఉన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు కుమారి పి ఎ సి ఎస్ చైర్మన్ మందుల రమేష్.ఎలేటి రాజశేఖర్ రెడ్డి. దుర్కి మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ సెప్టెంబర్ 23(నిజం చెపుతాం) నెరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు అనిల్ యాదవ్ తండ్రి శంకర్ యాదవ్ అనారోగ్యంతో గత కొన్నిరోజులుగా నిర్మల్ లో గల ఆదిత్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకుంటావని అధర్య పడద్దని భరోసనిచ్చారు అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదిత్య హాస్పిటల్ డాక్టర్స్ తో మాట్లాడుతూ శంకర్ యాదవ్ అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోనెల మెరుగైన వైద్యం ఇవ్వాలని సూచించారు వీరి వెంట నాయకులు తదితరులు ఉన్నారు



# ముదిగొండ మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

**- పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

పాలేరు, సెప్టెంబర్ 22 ( నిజం చెపుతాం న్యూస్ )22.09.2025 ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశార.. అనంతరం వెంకటాపురం గ్రామంలోని ఆర్.కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.ప్రతిపక్షంలో ఉండి కూడా మధిర ను అభివృద్ధి చేసిన ఘనత భట్టి విక్రమార్కకి దక్కుతుందని ఆయన తెలిపారు.అందరూ కలిసి కట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు.



# ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

లోకేశ్వరం, సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్, మాజీ సర్పంచ్ ముత్తా గౌడ్, కాంగ్రెస్ నాయకులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గిడ్డంగుల సంస్థ ఉద్యోగులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్.

పాలేరు, సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం న్యూస్)23-09-2025 ఖమ్మం పెద్దతండా లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ నుంచి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంస్థ ఉద్యోగుల తో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన వారికి తగు సూచనలు,సలహాలు అందించారు. ముందుగా గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. గిడ్డంగుల సంస్థ ఉద్యోగులకు బోనస్ ఇస్తామని ఆయన అన్నారు. ఇంకో 5000 మీటర్స్ పూర్తి అయితే రాష్ట్ర వ్యాప్తంగా వంద శాతం అక్యుపెన్సీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ సాధించినట్లే అన్నారు.ఇందులో అందరూ బాగా పని చేశారని ఇంకా బాగా పని చేయాలని ఆయన తెలిపారు.అందరూ ఆర్.యం. లు స్టోరేజ్ చార్జెస్ పెండింగ్ త్వరగా వసూలు చేయాలన్నారు.తద్వారా కార్పొరేషన్ ను అభివృద్ధి లో నడిపించాలని చెప్పారు.హైదరాబాద్ రీజన్ లో స్టోరేజ్ చార్జీలు ఎక్కువ పెండింగ్ ఉన్నాయన్నారు.గోడౌన్ లో నిల్వ ఉన్న స్టాకును టైమ్ టు టైమ్ పురుగుల రాకుండా కాపాడాలని పురుగులు లేకుండా పిడిఎస్ పంపాలని ఆయన చెప్పారు. అందరం కలిసి పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడదామని ఆయన పిలుపునిచ్చారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం)జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మార్క్ అవుట్, బేస్ మెంట్, తదనంతర నిర్మాణ దశలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 30లోపు అనుమతులు పొందిన అన్ని ఇళ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, నిబంధనల ప్రకారం ప్రతి దశకు సంబంధించిన ఫొటోలు సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. జిల్లా స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ వెల్లడిస్తూ, తెలంగాణ ప్రభుత్వం పేదలకు గృహాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా ఇంద్రమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 9,161 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.(ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున, పీవీటీజీలకు ప్రత్యేకంగా) ఇందులో 60 శాంతం మార్క్ అవుట్లు పూర్తవగా, 50 శాతం పైగా ఇళ్లు బేస్‌మెంట్ స్థాయి వరకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 24 కోట్ల 68 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కావలసిన వారికి స్వయం సహాయక సంఘాలు ( ఎస్ హెచ్ జి ఎస్) దాదాపు రూ.3 కోట్లు రుణాలు అందిస్తున్నాయని తెలిపారు. గత 45 రోజుల్లో 20 రోజులు భారీ వర్షాలు కురిసినప్పటికీ, ప్రస్తుతం లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇండ్ల నిర్మాణాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా సమీప ఎంపీడివో, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాలని, లబ్ధిదారులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ఎటువంటి వదంతులు, తప్పుడు సమాచారం నమ్మవద్దని, వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేస్తే, చెల్లింపులు క్రమంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కరెంటు లేక నీళ్లతో తిప్పలు పడుతున్న గ్రామ ప్రజలు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబరు 23నిజాంసాగర్ మండల కేంద్రంలో మరిపల్లి గ్రామ విలేజ్ లో నిజాంసాగర్ ప్రాజెక్టు నీళ్లు దిగువన వదులుతున్న నీళ్లకు వరద నీళ్ల వద్దకు వెళ్లి ప్రమాదకరమైన పారుతున్న నీళ్ల వద్దకు వెళ్లి గ్రామ ప్రజలు బిందెలతో నీళ్లు మోసుకుంటూ గ్రామస్తులు చాలా అవస్థలు పడుతున్నామని కరెంటు లేక వారం రోజుల నుంచి కరెంటు ఊరికి లేదు అని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు గ్రామ ప్రజలు అధికారులకు ఎంత చెప్పినా పెడచెవిన పెడుతున్నారని ప్రభుత్వానికి వెంటనే కరెంటు మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వానికి గ్రామ ప్రజలు కోరుకుంటున్నాము అని గ్రామ ప్రజలు నిజం న్యూస్ పేపర్ కు చెప్పడం జరిగింది



# నిర్మల్ అభివృద్ధికి రూ. 57 కోట్లు మంజూరు

సెప్టెంబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ పట్టణ అభివృద్ధి కోసం రూ. 57 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చొరవతో ఈ నిధులు వచ్చినట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్, ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు తెలిపారు. నిర్మల్ లోని అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలకు రూ. 15 కోట్లు, కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ కింద మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రూ. 42 కోట్లు మంజూరు అయ్యాయని వారు పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పట్టణం అభివృద్ధికి దూరంగా ఉందని వారు విమర్శించారు.ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకొస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వారు చెప్పారు. అభివృద్ధిని ఓర్వలేక కొందరు ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి ఆరోపణలు మానుకోవాలని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో (సుంకరి సాయి, నిర్మల్ టౌన్ అధ్యక్షులు ఆకుల కార్తీక్,) ఆడేపు సుధాకర్, ఒడిసెల అర్జున్, చిన్నయ్య, సాదాం అరవింద్, శంకరపతి, పద్మాకర్, జింక సూరి, జుట్టు దినేష్, కొండజి శ్రావణ్, గిల్లి విజయ్, గంజి రాజు, రాజేష్, పుదరి రంజిత్, రవి, తిరుపతి, సంతోష్ తో పాటు కార్యకర్తలు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం):-

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాగారం బ్రాహ్మణ కాలనీకి చెందిన పవన్ శర్మ ఇంటికి తాళం వేసి వెళ్లగా గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి బీరువాలో దాచి ఉంచిన 30 తులాల బంగారు ఆభరణాలు అపహరణ... బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్న పోలీసులు...



# వాహనదారుల ప్రాణాలతో చలగాటమాడుతున్న విద్యుత్ శాఖ

పాలేరు, సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం న్యూస్)బాణాపురం నుండి వనం వారి కృష్ణాపురం వరకు కరెంట్ లైను ఆర్ అండ్ బి పర్మిషన్ లేకుండా అడుగు దూరంలోనే కరెంట్ పోల్ వేయడం జరుగుతుంది.ఇలా వేయడం వలన ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని తెలిసినా విద్యుత్ శాఖ అత్యుత్సాహం వలన లైన్ వేయడం జరుగుతుందని స్థానికులు ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.పంటలు పండించే రైతుకు కరెంట్ లైన్ వేయాలంటే ఆలోచన చేసే విద్యుత్ అధికారులు ఒక గుత్తేదారి కోసం ఆర్ అండ్ బి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా సొంతంగా పనులు ప్రారంభించడం



వెనక అంతరార్థం ఏమిటి, క్రింద చెట్లు పైన విద్యుత్తు లైన్ల చెట్లను నరికి చెట్ల పైనుండి విద్యుత్ లైన్లు భవిష్యత్తులో ఎదుర్కోవాల్సిన సమస్యలు మాకెందుకు అనే ఉద్దేశంతో విద్యుత్ లైన్ ల ఏర్పాట్లు ముదిగొండ నుండి వల్లభి దాకా రోడ్డు విస్తీర్ణం పెరుగుతుందని ఆర్ అండ్ బి అధికారులు చెప్పిన విద్యుత్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు.ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు మార్జిన్ కి దిగితే వాహదారుల ప్రాణాలు పోయినట్టే ఎందుకంటే ఆర్ అండ్ బి రోడ్డు కి ఆనుకొని కరెంటు పోల్ ఉంటుంది. విద్యుత్ అధికారులు అత్యుత్సాహం వలన వాహనదారుల ప్రాణాలు ఫలంగా పెట్టినట్టే.

# బతుకమ్మ చీరెలను తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ దసరా కానుకగా ఇవ్వాలి

**- ప్రజలకు అందించే ప్రతి పథకంలో కొర్రీలు పెట్టటం మంచిది కాదు**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**




గరిడేపల్లి సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ కానుకగా మహిళలకు ఇస్తున్న చీరలను, తెలంగాణలోని మహిళలందరికీ ఇచ్చి మహిళలందరిని గౌరవించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేవలం సమబావన సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోందని, ఇది ఎంత మాత్రం కరెక్ట్ కాదని కొంతమంది మహిళలకు ఇచ్చి, కొంతమంది మహిళలకు ఇవ్వకుండా ఉండటం ఒక రకంగా వారిని అవమానించటమేనని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి, రాష్ట్రంలోని మహిళలందరికీ దసరా కానుకగా చీరెలను పంపిణీ చేయాలని ఆయన కోరారు. కొంతమందికి ఇస్తే లాభం కంటే ప్రభుత్వానికి నష్టం ఎక్కువ జరుగుతుందని ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలని ఆయన అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ %ఎ% పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారంతో పేదలకు అండగా సీఎం సహాయ నిధి నుంచి తిలక్నగర్ 14వ వార్డు సభ్యురాలు ఇందిరాల నలిని గారికి 16000 వేల రూపాయల చెక్కు అందజేస్తున్న హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్హుజూర్నగర్ పట్టణానికి చెందిన ఇందిరాల నలిని గారికి గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఆపరేషన్ జరిగినందున వారి కుటుంబానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయంతో 16000 వేల రూపాయల సీఎంరిలీఫ్ అండ్ చెక్కును హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్ చేతులు మీదుగా అందించడం జరిగింది అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో కంటే సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్స్ హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎక్కువ శాతం అమౌంట్ తో మంత్రిగారి



చలువతో త్వరగా వస్తున్నాయని అదేవిధంగా హుజూర్నగర్ నియోజకవర్గాన్ని అన్ని మండలాల్లో గ్రామాల్లో పట్టణాల్లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇంత గొప్ప మహానాయకుడు మనకుండటం అదృష్టంగా భావించాలని మాట్లాడారుబి లిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారపెద్దారపు రామకృష్ణ, షేక్ ఉద్దండు, వీరబాబు, జడ కోటమ్మ పాల్గొన్నారు

# గరిడేపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముఖ్య సూచనలు

గరిడేపల్లి సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం)మంగళవారం రోజు దొంగతనాల నివారణ కోసం గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ కొన్ని ముఖ్య సూచనలు చేశారు. పండుగ సందర్భంగా ఊరు వెళ్ళేటప్పుడు బంగారం, వెండి, నగదు వంటి విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకండి. వీలైనంత వరకు బ్యాంకు లాకర్‌లో ఉంచండి లేదా వెంట తీసుకెళ్ళండి. ఇంటి మెయిన్ డోర్‌కు తాళం వేసి, కర్టెన్ వుంచి, ఇంట్లో లైట్ వెలిగించి, వరండాలో బట్టలు ఆరబెట్టండి. పాలు, పేపర్లు వేసే వారికి



ముందుగానే చెప్పండి. ఇరుగుపొరుగు వారికి ఇంటిని గమనించమని చెప్పండి. బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు, ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించండి. బ్యాగులు, జేబుల్లో ఉన్న విలువైన వస్తువులను కాపాడుకోండి. ద్విచక్ర వాహనాలకు వీల్ లాక్ వేసి పార్క్ చేయండి. మీరు ఊరికి వెళితే పోలీస్ స్టేషన్ లో తెలపండి. మీ ఇంటి వద్ద, కాలనీలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయండి. పై సూచనలను పాటించి, దొంగతనాల నివారణలో పాలుపంచుకోగలరని అన్నారు.

# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 23 నిజం చెపుతాంన్యూస్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు హుజూర్నగర్ టౌన్ హాల్ ఆవరణలో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూక్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం, 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్మమని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈరోజు ఎక్సరే శిబిరంలో 105 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్లు డా.శ్రీ ప్రియ, డా. అష్రఫ్



,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, లలిత, మాధవి ,ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగన్వాడీలో ఆటపాటలతో పాటు బి ఫ్రీ స్కూల్ విద్య

- అంగన్వాడి సూపర్వైజర్ రేవతి

గరిడేపల్లి సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో పాటు ప్రీ స్కూల్ విద్యను కూడా నేర్పుతున్నామని అంగన్వాడి సూపర్వైజర్ రేవతి అన్నారు. మంగళవారం రోజు పోషణ మాసంలో భాగంగా గరిడేపల్లి మండలంలోని గానుగబండ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆటలు ఆడుకోవటానికి, స్థానికంగా దొరికే బొమ్మలతో పాటు, స్వదేశీ బొమ్మల తయారీ ఎలా చేయాలో చేసి చూపించారు. మరియు పోషకాహారం లభించటానికి సంబంధించి సలహాలు సూచనలు చేశారు. స్థానికంగా మనం స్వంతంగా చేసుకొనే స్వయంపాక వంటల వలన పౌష్టికాహారం లభిస్తుందని, పల్లి పట్టి, నువ్వుల ఉండలు, మునగాకు పకోడీ, పాలకూర పకోడీ, తదితర వంటకాలను తక్కువ ఖర్చుతో చేసుకొని ఎక్కువ పోషకాహారం పొందవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో



పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ, అమరారపు సత్యవతి, జంగం అనిత, ఆయా గోవిందమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా శక్తి కుటుంబ కార్యక్రమం

**- స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 23/నిజం చెపుతాం న్యూస్:ఆరోగ్య వంత మైన మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారంనేరెడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్త్రీ ల ప్రత్యేక వైద్య నిపుణులు అయిన డా. స్రవంతి దాదాపు 51 మంది రోగులను పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం లు పుష్ప, విజయ సుశీల, రేణుక అంగన్వాడీ సూపర్ వైజర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు




# రామాలయం కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో వేచి ఉన్న రామాలయం దేవస్థానం దగ్గర బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు వారు దుర్గాదేవి అమ్మవారి విగ్రహం పెట్టి 9 రోజులు అమ్మవారు రోజుకు అవతారంతో భక్తులతో పూజలు నిర్వహించి అమ్మవారితో దీవెనలు అందుకుంటారు అందులో భాగంగా బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ తయారు చేసుకొని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో అమ్మవారి దీవెనలు తీసుకున్నారు బతుకమ్మ మంచిగా తయారు చేసుకుని తీసుకువచ్చిన వారికి కన్సిలేషన్ బహుమతులు ప్రధానం చేయడం జరిగినది బహుమతి దాత చక్కర అచ్చిరెడ్డి హైమావతి గారు బహుమతి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దొండపాడు శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ చక్కర వీర మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి మాజీ



సర్పంచ్ కలకొండ జయరాజు మాజీ ఎంపీటీసీ రెక్కల రాధా ఆదినారాయణ రెడ్డి రామాలయ మాజీ చైర్మన్ చక్కర్ రాంబాబు రెడ్డి మాజీ వైస్ చైర్మన్ సుబ్బారావు మల్లారెడ్డి పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ఒట్టే శ్రీనివాస్ చడపంగుజయరాజ్ మరియు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగినది

# మున్సిపాలిటీ కార్యాలయం ఆధ్వర్యంలోస్వచ్ఛందహీ సేవా కార్యక్రమం

**- మున్సిపాలిటీ కమిషనర్. కె శ్రీనివాస్ రెడ్డి**

హుజూర్ నగర్ సెప్టెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మన హుజూర్నగర్ నందు గల రామస్వామి గుట్ట వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలో భాగంగా గుట్టపైన , మెట్ల పైన మరియు గుట్ట క్రింది భాగం లో ఉన్న చెత్తను ,పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసి అట్టి గార్బేజ్ ని డంపింగ్ యార్డ్ కు తరలించుటకు జరిగినది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రమదానం కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు అదేవిధంగా మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం .అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్ గారు,




కంప్యూటర్ ఆపరేటర్ అక్రమ్ బాబా సానిటరీ జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- కోదాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు-**

**- బతుకమ్మ పాటలకు ఆడి పాడిన న్యాయమూర్తులు-**

కోదాడ, సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం ) కోదాడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తులు,మహిళా న్యాయవాదులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. ఈ సందర్భంగా సబ్ జడ్జి కే. సురేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణలో ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పూల పండుగ అని అతివృష్టి, అన్నావృష్టి కలుగకుండా ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని



భగవంతుడిని కోరుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కే భవ్య, జూనియర్ సివిల్ జడ్జిలు ఎండి ఉమార్, జాకీయా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ,రాధాకృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి,పాలేటి నాగేశ్వరరావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, రంగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దద్దనాల చెరువు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమం.

హుజూర్ నగర్ సెప్టెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ ఒకటవ వార్డు దద్దనాల చెరువు, రెండో వార్డ్ మల్లన్న నగర్, జంగాలా గూడెం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో దద్దనాల చెరువు అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ వెంకటలక్ష్మి, ఏ సి డి పి ఓ లిఖిత, సూపర్వైజర్ సోమమ్మ మరియు మల్లన్న నగర్ వార్డ్ మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ్య, ఒకటవ వార్డ్ దద్దనాల చెరువు ఇంఛార్జ్ - ఉత్తమ్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనీఫ్'లు ముఖ్య అతిధులుగా కాలనీ మహిళలు, పిల్లల సమక్షంలో పోషణ మాసం కార్యక్రమం జరపడం జరిగినదికార్యక్రమంలో భాగంగా సిడిపిఓవెంకటలక్ష్మి ఏ సి డి పి ఓ శ్రీ లిఖిత, సూపర్వైజర్ సోమమ్మ అంగన్వాడీ టీచర్లు శైలజ, శాంతారాజ్యం, బీబమ్మ మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన ద్గగర నుండి మొదటి వెయ్యి రోజులు చాలా కీలకం అని ఆ వెయ్యి రోజుల్లో తీసుకునే పౌష్టిక ఆహారమే తల్లికి బిడ్డకు అత్యంత ముఖ్యం అని అంగన్వాడీలో ఇప్పుడు అటువంటి ఆహారమే తల్లులకు, పిల్లలకు అందించడం జరుగుతుందని. అందరూ కూడా విటమిన్స్ ఎక్కువగా లభించే ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించడం జరిగినది.



# తెలంగాణ ఆర్ఎంపీ పీఎంపీల మండల కమిటీ ఎన్నిక



నాగారం సెప్టెంబర్ 23. నిజం చెపుతాం తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీని మంగళవారం తెలంగాణ ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగారం మండల అధ్యక్షులుగా తిగుళ్ల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శిగా తంగేళ్ల వెంకన్న ఉపాధ్యక్షులుగా జి వెంకన్న ఎం రాజు కోశాధికారిగా జి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులుగా బి యాదగిరి గౌరవ సలహాదారులుగా కే సోమయ్య సహాయ కార్యదర్శిగా ఎం మహేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా డీ లక్ష్మణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి రాజేందర్ కోశాధికారి జయ లక్ష్మణ్ జిల్లా ఆర్గనైజర్ రాజబాబు రెడ్డి జోనల్ ఇంచార్జ్ ఉపేందర్ కోశాధికారి పి శేఖర్ వివిధ గ్రామాల ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# చలో మానుకోట 28న లంబా,డీ,లా మహా గర్జన సభ



నర్సంపేట నియోజకవర్గం 23 సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం): 28న చలో మానుకోట లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు లంబాడి ఆదివాసి కులాల మధ్య చిచ్చు పెడు తున్న తెల్ల వెంకటరావు సోయం బాబురావు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేదంటే లంబాడీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే పార్లమెంటులో చట్టం ద్వారా రాష్ట్రపతి ఆమోదంతో జీవో ద్వారా ఈ రాష్ట్రంలో లంబాడీలు ఎస్టీ హోదాను కలిగి ఉన్నారు. దీనిని వక్రీకరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం అందుకే భారతదేశంలోని అతిపెద్ద పార్లమెంట్ కేంద్రమైన మహబూబాబాద్ ను ఎంచుకొని వేలాది మందితో మేమేందో మా సత్తా యందు చూపిస్తామని తెలియజేస్తున్నాం అందుకే లంబాడీలు ఈ సభను విజయవంతం చేయడానికి తండాల నుంచి తండోపతండాలుగా చీమలదండు లెక్క మానుకోట జిల్లాలో జరిగే జాతి అస్తిత్వ పోరాటంలో అందరు భాగస్వాములు కావాలని సభను విజయవంతం చేయాలని ఈ సభతో కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని డిమాండ్ చేస్తున్నాం.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన కిష్టాపురం పేదింటి బిడ్డ



తొర్రూరు సెప్టెంబర్ 23(నిజం చెప్పుతాం) మండలంలోని మాటేడు శివారు కిష్టాపురం గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ,ఆశా వర్కర్ గూడెల్లి ఇందిర-రవికుమార్ దంపతుల కుమారుడు గూడెల్లి రఘు వంశీ ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నేటి పరీక్షలో తెలంగాణ రాష్ట్రంలో 3618 ర్యాంకు,415 మార్కులు సాధించాడు. నలగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు లభించింది. రఘు వంశీ 10వ తరగతి మడికొండ గురుకుల పాఠశాల, ఇంటర్ ప్రభుత్వ గురుకుల వేలేరులో చదివారు. సీటు సాధించిన రఘు వంశిని కిష్టాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడెల్లి రామచంద్రయ్య,గ్రామస్తులు అభినందించారు.

# నాయిని శ్రీనివాస్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

**-జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.**



బయ్యారం:సెప్టెంబర్.23(నిజం చెపుతాం)బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డిపైన జరిగిన దాడిని కండించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఈ నెల 21వ తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ డీసీసీ బ్యాంక్ ముందు ఇద్దరు రౌడీ షీటర్లు ముగ్గురు అనుచరుల చేతిలో గాయాల పాలైన మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఏరియా హాస్పిటల్ ల్లో చికిత్స పొందుతున్న నాయిని శ్రీనివాస్ రెడ్డినీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పరామర్శించి ధైర్యంగా ఉ ండమని, దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునే విదంగా పోలీస్ ఉన్నత అధికారులతో మాట్లాడతానని, అదేవిదంగా సొంత పార్టీ నాయకులపై దాడులకు ఉసిగొలిపే వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకునే విదంగా చేస్తానని అన్నారు.

# నూతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గా గుగులోతు కిషన్

**- బాధ్యతల్లో రాణించాలంటే జర్నలిస్టులు అధ్యయనం చేయాలి..**

**- జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి..**

**- సమస్యలు వెంటనే పరిష్కరించాలి..**

**- "టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవ పున్నయ్య"**



నర్సంపేట మండలం 23 సెప్టెంబర్ 2025 (నిజం చెపుతాం ):వరంగల్ జిల్లా జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య, అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయంమేరకు పని చెయ్యాలని, నిబంధనల ప్రకారం జర్నలిస్టుల సమస్యపై పని చెయ్యాలని సూచించారు. కానీ నాయకత్వం మారుతుందనే భయంతో వరంగల్ లో తమ సంఘం ఆధ్వర్యంలో కొందరు కమిటీలు వేస్తున్నారని ఆరోపించారు. అవి చెల్లవని, రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన ఈ కమిటీనే చెల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందనితెలిపారు.

**నూతనకమిటీ ఎన్నిక..**

టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గా గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్,జోగుల కుమారస్వామి,ఉ పాధ్యక్షులుగా గుగులోతు కిషన్ నాయక్,కందికట్ల వెంకట్,కొమ్ము రాజు,బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి,భూక్య వెంకన్న గడ్డం భాస్కర్,మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్,జిల్లా రమేష్,15 మంది ఈసీ సభ్యుల ను ఎన్నుకున్నారు.

# దాతల సహకారంతో 1614 రోజులుగా పేదలకు అన్నదానం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,సెప్టెంబర్ 23,(నిజం చెబుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1614 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, ప్రతాప నటరాజు, నమిలకొండ సగ్గు రాహుల్, పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి తండాలు, గిరిజన గూడేల అభివృద్ధికి కృషి చేస్తా





**- రూ.700 కోట్లతో రోడ్లు, మౌలిక సదుపాయాలు..**

**- గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**

**- దూదేకులపల్లి, గొల్లబుద్ధారం గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 23: రాష్ట్రంలో ఉన్న లంబాడి తండాలు, గిరిజన గూడేల అభివృద్ధికి కృషి చేస్తానని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రూ.700 కోట్ల నిధులను కేటాయించినట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈరోజు మంగళవారం భూపాలపలి నియోజకవర్గం భూపాలపల్లి మండలం దూదేకులపల్లి, గొల్లబుద్ధారం గ్రామాల్లో బీటీ రోడ్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ శాఖల అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గొల్లబుద్ధారం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని గిరిజన గూడేలు, లంబాడి తండాల్లో ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, కరెంటు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉ ందన్నారు. అందులో భాగంగా రూ.700 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.అందుకు రోజుకు 18 గంటలు పని చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. మంత్రి హోదాలో భూపాలపల్లి నియోజకవర్గంలో శంకుస్థాపన కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు, లంబాడ, గిరిజన కుటుంబ సభ్యులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

**నియోజకవర్గానికి మరిన్ని నిధులిచ్చి, అభివృద్ధికి సహకరించాలి..**

– భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు వచ్చిన మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. ఈ మేరకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని సభా వేదికపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, తండాలు, గూడేలు, పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను మరింతగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.

# మంతపురి వాసికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు



ఆలేరు సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూనే తనలాగ నిరుపేద కుటుంబం నుండి స్టేట్,సెంట్రల్ పోలీస్ ఉ ద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్ (టి.జీ %ఌ% ఏ.పీ) వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి ప్రోత్సాహాన్ని,ఉచిత బుక్స్,షూస్,ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటును కల్పించారు.ఈ అవార్డును యువజన,క్రీడలు,మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ తీసుకోవడం జరిగింది.

# 25న గుట్టకు మాజీ మంత్రి హరీశ్ రావు రాక

**-యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణలో పాల్గొనున్న హరీష్ రావు**

**-పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి..కర్రె వెంకటయ్య**



యాదగిరిగుట్ట,సెప్టెంబర్23 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించే గిరిప్రదక్షిణలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొంటారని, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య తెలిపారు.మంగళవారం పట్టణంలో మీడియాతో మాట్లాడారు. గురువారం తెల్లవారుజామున5 గంటలకు గిరిప్రదక్షిణలో పాల్గొని పాదయాత్రగా కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు, నార్మూల్ డైరక్టర్లు,పాల సంఘం చైర్మన్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, బీఆర్ఎస్ బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్,మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్,కర్రె చంద్ర శేఖర్,మాజీ ఎంపీటీసీ బీర్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ చొరవతో ప్రభుత్వ పాఠశాలకు 150 కుర్చీల విరాళం




ఆలేరు సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన యువకుడు,కార్మికుడు చింతకింది గణేష్ చూపిన చొరవతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల కోసం 150 కుర్చీలు విరాళంగా అందజేశారు.చర్లపల్లిలోని ఐకామ్ టెలి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న గణేష్,పాఠశాలలో విద్యార్థులకు కుర్చీలు లేని పరిస్థితిని కంపెనీ యాజమాన్యానికి తెలియజేశారు.విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకున్న కంపెనీ యాజమాన్యం వెంటనే స్పందించి ఈ కుర్చీలను విరాళంగా అందజేసింది.ఈ సందర్భంగా టంగుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ గారు మాట్లాడుతూ "ప్రైవేట్ కంపెనీలు ఇలా గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం ప్రశంసనీయమని,ముఖ్యంగా గణేష్ వంటి యువకులు తమ గ్రామం కోసం చూపిన పట్టుదల నిజంగా ఆదర్శనీయం" అని తెలిపారు.అలాగే కంపెనీ యాజమాన్యం పాతూరి రామారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,కుర్చీలు అందించిన గణేష్ ను సన్మానించారు.కుర్చీల ద్వారా పాఠశాల వాతావరణం మెరుగుపడి,విద్యార్థుల చదువుపై మరింత దృష్టి సారించగలిగే అవకాశం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎలగందుల రాములు, చింతకింది వెంకట ఋషి, బట్టికాడి శ్రీను, భూపెల్లి రాజు, కల్లెపు శ్రావణ్, షాపురం సంపత్, కందుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది,కేకే మహేందర్ రెడ్డి

**- శృంగేరి పర్యటన విషయాలను,జిల్లాలో పలు అంశాలను ముఖ్యమంత్రి కి వివరించిన విప్**



వేములవాడ,సెప్టెంబర్ 23,(నిజం చెపుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ చర్చించడం జరిగింది.

# సోషల్ మీడియా లో విశేష ఆదరణ పొందుతున్న ద్రాక్షారామలో శివయ్య చెంతన గోమాత చిత్రం





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 23..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో గర్భగుడి సమీపంలో గోమాత తన లేగదూడతో కలయతిరిగిన దృశ్యం సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటుంది. వివరాలలోనికి వెళితే ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రముఖ వ్యాఖ్యాత, ఆధ్యాత్మిక భావనలు కలిగిన అరవ విశ్వేశ్వరరావు(విస్సు మాస్టారు) ఇటీవల శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో లేగదూడతో కలయతిరుగుతున్న గోమాతను తన చరవాణిలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సాక్షాత్తు శివయ్య సన్నిధిలో ఆధ్యాత్మికతకు అమ్మ ప్రేమ తోడైన ఈ చిత్రం వీక్షకులను అమితంగా ఆకట్టుకుంది. ఇప్పటివరకు సుమారు 19 లక్షల మంది పైబడి ఈ చిత్రాన్ని వీక్షించడం విశేషంగా పేర్కొనవచ్చు. ఈ సందర్భంగా విస్సు మాస్టారు మాట్లాడుతూ..... శివుని సన్నిధిలో అగుపించిన గోమాత అద్భుతంగా కనిపించిందని, ఈ చిత్రానికి ఎంత విశేష ఆదరణ రావడం శివేచ్ఛ అని అన్నారు. ఒక చక్కని ఆధ్యాత్మిక చిత్రాన్ని పరిచయం చేసిన విస్సు మాస్టారిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో మెడల్స్ పొందిన కరాటే విద్యార్థులకు ఘన సన్మానం

**- కొండ దేవయ్య,గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం తెలంగాణ**



వేములవాడ,సెప్టెంబర్ 23,(నిజం చెబుతాం)ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో సౌత్ ఇండియా చాంపియన్ షిప్ కరాటే టొరమెంట్లో పాల్గొని గెలుపొంది మెడల్స్ సాధించిన సుమారు 30 మంది ఒ కినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులకు బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో శ్రీ కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ లు ఈ రోజు ఉదయం మున్నూరు కాపు సత్రంలో కండువాలతో సన్మానించి విద్యార్థులను అభినందించారు.కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు ఉ ద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థుల బంగారు భవిష్యత్ కు విద్య ఎంత అవసరమో,విద్యార్థులు ధృడంగా,ఆరోగ్యంగా,ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం అంత అవసరమని,భవిష్యత్లో ,నిత్యజీవితంలో కరాటే నేర్చుకున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందని,పై చదువుల్లో,ఉద్యోగాల్లో కూడ కరాటే నేర్చుకొని,సర్టిఫికెట్స్,మెడల్స్ సాధించిన వారికి సరియైన గుర్తింపు,ప్రాతినిత్యం ఉంటుందని కొండ దేవయ్య అన్నారు. కరాటే అసోసియేషన్ రాష్ట్ర కరాటే ఒకినా వ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ,తన ఆధ్వర్యంలో ఎంతో మంది విద్యార్థులు జిల్లా,రాష్ట్ర,అంతర్ రాష్ట్ర,అంతర్ జాతీయ స్థాయిలో కరాటే టోర్నమెంట్లో పాల్గొని ఎన్నో బంగారు పథకాలను ఇతర మెడల్స్ సాధించారని,అంతే కాకుండా తన శిక్షణలో సుమారు 60 మందికి పైగా బ్లాక్ బెల్ట్స్ సాధించారని మన్నాన్ అన్నారు.కరాటే పలు కార్యక్రమాలకు గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నందుకు కొండ దేవయ్య గారికి మన్నాన్ ధన్యవాదాలు తెలిపారు.పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను తల్లి తండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కూడా కరాటే విద్యను,ఇతర క్రీడలను మరింత ముందుకు తీసుకెళ్లాలని,పై చదువుల్లో,ఉద్యోగాల్లో,ఉపాధిలో కరాటే ప్రతిభావంతులను ,వారు కష్టపడి సాధించిన మెడల్స్ ను గుర్తించి తగిన ప్రాతినిథ్యం కల్పించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు. మారం కుమార్ బీసీ జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ,కరాటే విద్య చాలవిలువైనదని,కష్టమైందని ,కరాటే నేర్చుకున్న విద్యార్థులు వారి ఆత్మ రక్షణ కొరకు మాత్రమే వినియోగించుకోవాలని,కరాటే నేర్పిన గురువులు,తల్లి తండ్రులు గర్వించదగ్గ మెడల్స్ ను సాధించాలని,రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు సాధించే విధంగా కృషి చేయాలని విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో జిల్లా బీసీ నేతలు కూరగాయల కొమురయ్య,తుపుకారి సత్యయ్య,తోట రాజు,కుంభం రవి, ఇల్లందుల వెంకటేష్, ఇప్పాపూల అజయ్, సీహెచ్.రామస్వామి గౌడ్,ఎట్టెం సాయికృష్ణ,చిలుక దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా దేసు నీరజ

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం రాబర్ట్ సన్ పేటలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.దేవస్థానం నూతన చైర్మన్ గా దేసు నీరజ ప్రమాణ స్వీకారం చేశారు.పాలక మండలి సభ్యులు గా పామర్తి ఝాన్సీ లక్ష్మీ,ముత్యాల పల్లి నాగలక్ష్మి,వానపాముల వేంకటేశ్వర ప్రసాద్,బోసు నాగమణి,నిమ్మగడ్డ శ్రీధర్, కోట శ్రీ దుర్గ,సాతులూరి రాజమణి,కొడాలి అంజయ్య,సుంకర లక్ష్మీ రాజేశ్వరి లు ప్రమాణ స్వీకారం చేశారు.కో ఆప్షన్ సభ్యునిగా దేవస్థానం అర్చకులు ఘంటసాల భాస్కర్ రావు ఎంపికయ్యారు.వీరిచేత దేవాదాయ ధర్మాదాయ శాఖ బందరు డివిజన్ తనిఖీ అధికారి కె.శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం జరిగిన అభినందన సభలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్రమైన దేవస్థానాలకు పాలక మండలి సభ్యులు గా నియమితులు కావడం అదృష్టమని,ఈ అవకాశం బహు కొద్ది మందికి మాత్రమే లభిస్తుందని చెప్పారు.పైగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కు చైర్మన్ గా నియమితులు కావటం అంటే అదృష్ట వంతులను అభినందించారు.ఎందుకంటే ఈ దేవస్థానము అభివృద్ధి చేయటంలో గత పాలక మండలి చైర్మన్ గా పనిచేసిన దేసువెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు పాత్ర మరువలేనిదని ప్రశంసించారు.మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో తలమానికం వంటి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివుని విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన వ్యక్తి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దేసు వెంకట సుబ్రహ్మణ్యస్వరరావు పాత్ర ప్రముఖ మైనదని అభినందించారు.ఆయన కృషి ఫలితంగానే నేడు దేవస్థానం అభివృద్ధి పథంలో నడుస్తోందని అన్నారు.నూతన పాలక మండలి అధ్యక్షులు, సభ్యులు కూడా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ దేవస్థానాల పాలక మండలి అంటే పదవులు కాదని అన్నారు.ఇది ఒక పవిత్రమైన బాధ్యతతో కూడుకున్న పని అన్నారు.గతంలో దేవస్థానం చైర్మన్ గా పని చేసిన దేసువెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు ఈ విషయంలో మిగతా వారికి ఆదర్శనీయంగా నిలుస్తారనీ అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు అని కొనియాడారు.ఈ పాలక మండలి సభ్యులు కూడా అదేవిధంగా పనిచేయాలని కోరారు.దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ దేసువెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు సమతా కీర్తి,దేవరపల్లి అనిత,అన్నం ఆనంద్,సుధాకర్,టిడిపి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, దేసు అరవింద్ సుభాష్,తదితర కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.తొలుత ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన దేసు నీరజ ను పట్టణ ప్రముఖులు,వ్యాపార వేత్తలు,తదితరులు ఘనంగా సత్కరించారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి సమ్మెట ఆంజనేయ స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# భీమేశ్వర సదన్‌కు రాజన్న ఆలయ ఈవో కార్యాలయం తాత్కాలిక మార్పు



వేములవాడ, సెప్టెంబర్ 23,(నిజం చెపుతాం)శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆలయంలోని కార్యాలయాలను తాత్కాలికంగా భీమేశ్వర సదన్‌కు మార్చారు. ఈ రోజు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) కార్యాలయం కూడా భీమేశ్వర సదన్‌కు మార్చబడింది.ఈవో కార్యాలయంతో సహా ఇంజనీరింగ్, గణాంక, పరిపాలన, లీజుల విభాగాలు మరియు ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికంగా మార్చబడ్డాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ మార్పు ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు కొనసాగనుంది, తద్వారా ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించి మూగజీవాలను కాపాడుదాం

**- ఐ డి ఏ కార్యదర్శి డాక్టర్.అడ్డాల**



కాకినాడ, సెప్టెంబర్ 23 (నిజం ప్రతినిధి):స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో" ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ఆడుగులు వేద్దాం - కాలుష్యాన్ని నిర్మూలిద్దాం" అనే అంశంపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకుఆదిత్య డిగ్రీ కళాశాలలో స్వచ్ఛోత్సవ్-2025 మరియు ఎన్ఎస్ఎస్ దినోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్కు వెళ్ళినపుడు లేదా సరుకులు కొనడానికి వెళ్ళినపుడైనా గుడ్డతో చేసిన సంచులు లేదా జనపనార సంచులు తీసుకు వెళ్ళడం వలన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించవచ్చని అన్నారు. డిస్పోజిబుల్ ప్లాస్టిక్కు వాడకూడదని, ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువులను వాడాలని అన్నారు. ఈ అంశంపై ఎన్.ఎన్.ఎస్. వాలంటీర్లు అవగాహన కలిగి వారి ఇంటిలో మరియు పరిసరాలలో అవగాహన కలిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు , డి అశ్విని, ఐ డి ఏ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని ధర్నా



కాకినాడ, సెప్టెంబర్ 23 (నిజం ప్రతినిధి): పోలవరం కాలువ నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ తుని మండలం కుమ్మరిలోవ కోలనీకి చెందిన పలువురు వాసులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పోలవరం కాలువ నిర్మాణంలో సుమారు 300 మంది పైగా నిర్వాసితులవుగా వారిలో కొందరికి న్యాయం చేశారని ఇంకా 22 కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయం అందలేదని వారు వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అర్జీలు అందించినా న్యాయం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన సహకారం మేరకు వారికి సహకరించామని అందువల్ల నిర్వాసితులైన 22 కుటుంబాల వారికి పునరావాసం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నాలో కుమ్మరిలోవ కోలనీ వాసులు కర్రి వెంకటేశ్వరరావు, దుంగల నాగేశ్వరరావు, గేదెల కృష్ణమూర్తి, సింగంపల్లి వెంకయ్య నాయుడు, తమరాన పైడినాయుడు, పైలా హేమని, అరుగుల సుధారాణి, రంభ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ హైస్కూల్ లో ఘనంగా దసరా ఉత్సవాలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 22..,నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణం ఎస్.ఎం.టి.జిఎండి మోడరన్ హైస్కూల్ లో మంగళవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ ధర్మాన్ని, దుర్గామాత అలంకరణల విశిష్టతను తెలియజెప్పేలా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... నేటితరం విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలు విశిష్టతను తెలియజేసేలా ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ.... స్త్రీ మూర్తి శక్తి స్వరూపిణి అని తెలియజెప్పే పండుగ దసరా అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో సమస్త జనావళి ఆనందంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సి.హెచ్.రాజేష్ ,హైస్కూల్ ఇంచార్జ్ వై. రాజు, మోడరన్ స్టాఫ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలు ప్రారంభం



కాకినాడ, సెప్టెంబర్ 23 (నిజం ప్రతినిధి): శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారు ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు విల్లంబులు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాకినాడ సూర్యరావుపేట వేంచేసిన్న శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు విల్లంబులు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి, ఆలయ ఈవో వీర్రాజు చౌదరి, తెలుగుదేశం నాయకులు మోహన్ వర్మ తదితరులు అమ్మవారి తొలిదర్శనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా 11 రోజులు అమ్మవారి వివిధ రూపాల్లో దర్శనం జరుగుతుందన్నారు చండీ హోమం, పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. దాతల సహకారంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పూర్తి సహకారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నేమాని సత్యనారాయణ, మల్లాడి రాజు, నాని, పాలిక సూర్య, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన గంగపుత్రులు

**- కాలుష్య కారక పరిశ్రమలు మూసివేయాలి**

**- మత్స్య సంపద లేక ఆకలి కేకలు**



పిఠాపురం కాన్స్టెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) సెప్టెంబర్ 23యు.కొత్తపల్లి తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాలుష్య కారక పరిశ్రమలను తొలగించాలంటూ మత్స్యకారులు కదం తొక్కారు మత్స్య సంపద అంతరించిపోవడంతో జీవనం సాగించలేక మా ఆకలి కేకలు ఎవరికి వినిపించటం లేదంటూ మంగళవారం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో ధర్నా చేపట్టారు సముద్రంలోకి నేరుగా మలుషిత జలాలు వదిలేయడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని గత కొంతకాలంగా అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్న పట్టించుకునే దాఖలాలు లేవని వాపోయారు గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తప్ప చర్యలు మాత్రం తీసుకో లేదని తెలిపారు మత్స్య వేట తప్ప వేరే పని చేతగాని మత్స్యకారులను ఆదుకోవాలని తెలిపారు మత్స్యకారుల సమస్యను తీర్చకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, భారీగా మత్స్యకారులు పాల్గొన్నారు